

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఢిల్లీ పర్యటనలో భాగంగా ఎయిర్‌పోర్టులో మంగళవారం స్వాగతం పలికిన ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఇతర పార్లమెంట్ సభ్యులు

నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
ప్రకాశం | బాపట్ల



# పోతురాజు, నల్లకాలువను అభివృద్ధి చేయాలి

**నాడు జరిగిన పనుల్లో వైసిపి కాంట్రాక్టర్ల అవినీతిపై విచారణ జరిపించాలి**

**డబ్బులు తీసుకున్నారు కానీ పనులు జరగలేదు**

**ఒంగోలులో అండర్ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలి**

**యువగళంలో నారా లోకేష్ హామీని నెరవేర్చాలి**

**అసెంబ్లీలో ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ గళం**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలులోని పోతురాజు, నల్ల కాలువను అభివృద్ధి చేయాలని, నాడు వైసిపి పాలనలో కాంట్రాక్టర్లు చేసిన పనుల్లో అవకతవకలపై విచారణ జరిపించాలని ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ అసెంబ్లీలో కోరారు. మంగళ వారం జరిగిన అసెంబ్లీ సమావే శంలో ఒంగోలు సమస్యలపై పలు అంశాలను ఎమ్మెల్యే దామచర్ల ప్రస్తావించారు. ప్రధానంగా పోతురాజు, నల్లకాలువ గురించి మాట్లాడారు. నాడు 2014 టు 19 టిడిపి పదవీ కాలంలో పోతురాజు, నల్లకాలువ ఆధునీకరణ కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చుట్టూ తిరిగి రూ.29.75 కోట్ల మంజూరు చేయించుకోవడం జరిగింది. అనంతరం ఎన్నికలు రావడం 2019లో వైపిపి అధికారంలోకి వచ్చింది. అధికారంలోకి రాగానే రివర్స్ టెండరింగ్ అంటూ వాటి అంచనాను రూ.62 కోట్లు చేశారు. ముగ్గురు కాంట్రాక్టర్లు మారారు. విజయ భాస్కర్, నారాయణతో పాటు మరోకరు, కాని పనులు జరగలేదు. కాని 41.75 కోట్ల డబ్బులు డ్రా చేశారు. పనుల్లో జరిగిన అవకతవకలపై విచారణ చేపట్టాలని కోరారు. అదే విధంగా అక్కడ మిగిలిపోయిన పనులను గుర్తించి బడ్జెట్‌ను అంచనా వేసి నిధులు మంజూరు చేయాలని సంబంధిత మంత్రిని కోరారు. యువగళం పాదయాత్రలో మంత్రి నారా లోకేష్ ఒంగోలులో అండర్ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని, అదే అమలు జరిగేలా చూడాలని ఎమ్మెల్యే దామచర్ల కోరారు. దామచర్ల లేవనెత్తిన పలు సమస్యలకు సంబంధిత మంత్రి నారాయణ సానుకూలత ను వ్యక్త పరిచారు.



## 'బంగారు బాల్యం'కు స్కోచ్ అవార్డు

**ఢిల్లీలో అవార్డును అందుకోన్ను కలెక్టర్ అన్సారియా**

**అభినందనలు తెలిపిన మంత్రి స్వామి, ఎమ్మెల్యేలు**

సూర్యప్రతినిధి, ఒంగోలు



జిల్లాలో బాల్యవివాహాలను నివారించి బంగారు బాల్యానికి బాటలు వేసేలా అధికార యంత్రాంగం చేపట్టిన చర్యలకు జాతీయస్థాయిలో ప్రతిష్టాత్మకమైన స్కోచ్ అవార్డు లభించింది. బాల్య వివాహాల్లో రాష్ట్రం లోనే ప్రకాశం జిల్లా మొదటి స్థానంలో ఉండటంతో జిల్లా కలెక్టరుగా బాధ్యతలు చేపట్టిన ఏ.తమీమ్ అన్సారియా ఈ సమస్యపై ప్రత్యేక దృష్టి సారించారు. ప్రజలను, స్వచ్ఛంద సంస్థలను ఇందులో భాగస్వా ములను చేస్తూ 'బంగారు బాల్యం' కార్యక్రమాన్ని ప్రత్యేకంగా రూపొందించారు. జిల్లా యంత్రాంగం చేస్తున్న ఈ ప్రయత్నానికి స్కోచ్ అవార్డు దక్కింది. ప్రజెంటేషన్, పబ్లిక్ ఒపీనియన్, నిపుణుల ఓటింగ్ ఇలా మొత్తం మూడు రౌండ్లలో జరిగిన ఎంపిక ప్రక్రియలో నెగ్గి అవార్డు సాధించింది. త్వరలోనే న్యూఢిల్లీలో జరిగే కార్యక్రమంలో కలెక్టర్ ఈ అవార్డును అందుకోనున్నారు.

### మంత్రి స్వామి, ఎమ్మెల్యేల అభినందనలు

జాతీయస్థాయిలో స్కోచ్ అవార్డు సాధించిన జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియాకు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి, ప్రకాశం ఎమ్మెల్యేలు అభినందనలు తెలిపారు. 'బంగారు బాల్యం'తో జిల్లాలో బాల్యవివాహాలు అరికట్టేందుకు కలెక్టర్ చేసిన కృషి అభినందనీయమన్నారు. ఈ అవార్డు జిల్లాకు గర్వకారణమని, కలెక్టర్ పనితీరును మనస్ఫూర్తిగా అభినందిస్తున్నట్టు మంత్రి తెలియజేశారు.



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఢిల్లీ పర్యటనలో భాగంగా ఎయిర్‌పోర్టులో మంగళవారం స్వాగతం పలికిన ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఇతర పార్లమెంట్ సభ్యులు

## కార్మిక మంత్రి సుభాష్‌తో డాక్టర్ ఏలూరి భేటీ

మార్కాపురం, మేజర్‌న్యూస్: రాష్ట్ర కార్మిక, కర్మాగార, బాయిలర్స్, వైద్య బీమా సేవల శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్‌తో బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి భేటీ అయ్యారు. మంగళవారం అమరావతిలో మంత్రి సుభాష్ కార్యాలయంలో ఆయన మర్యాదపూర్వ కంగా కలిసి పలు అంశాలపై చర్చించారు. రాష్ట్రంలో కార్మికులు విపరీతమైన కాలుష్యం కారణంగా క్యాన్సర్ బారిన పడుతున్నారని, కావున వారికి ప్రభుత్వం తగిన ఉద్యోగ ఆరోగ్య భద్రత కల్పించాలని డాక్టర్ ఏలూరి మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. అలాగే ఆరోగ్య సమస్యల కారణంగా కార్మికుల కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని, అందువల్ల వారికి భరోసా కలిగించేలా చర్యలు తీసుకోవాలని అభ్యర్థించారు. అలాగే క్యాన్సర్ నిర్మూలనకు తీసుకోవలసిన చర్యలపై కూడా మంత్రితో చర్చించారు. రాష్ట్రంలో ఆరోగ్య వ్యవస్థ



బలోపేతం అవుతుందన్న నమ్మ కం తనకు ఉందన్నారు. క్యాన్సర్ మహమ్మారిపై కూడా పోరాటం చేయాల్సిన అవసరం ఉంద న్నారు. కార్మికులందరికీ వైద్య, భీమా కల్పిస్తే వారి కుటుంబాలకు ఎంతో భద్రత కలుగుతుందని మంత్రితో అన్నారు. ఈ సంద ర్భంగా డాక్టర్ ఏలూరి ప్రస్తావిం చిన అంశాలపై మంత్రి శుభాష్ సానుకూలంగా స్పందించి మాట్లా డుతూ ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వం ప్రతి ఒక్కరి సంక్షేమం గురించి ఆలోచిస్తుందని, ముఖ్యంగా కార్మికుల సంక్షేమానికి ప్రత్యేకంగా ప్రణాళికలు రచిస్తున్నట్టు తెలిపారు. తాను సూచించిన పలు సమస్యలపై స్పందించిన మంత్రి సుభాస్‌కు బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ ఏలూరి రామచంద్రా రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

## రాబోయే మూడేళ్లలో మారనున్న కనిగిరి రూపురేఖలు

**ఎమ్మెల్యే ఉగ్ర అడిగిన ప్రశ్నకు సమాధానమిచ్చిన మంత్రి నారా లోకేష్**

కనిగిరి, మేజర్‌న్యూస్: రాబోయే మూడేళ్లలో కనిగిరి నియోజకవర్గ రూపురేఖలు మారిపోయి అభివృద్ధి పథంలో ముందుంటుందని ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వెల్లడించారు. అసెంబ్లీలో ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి కనిగిరి ప్రాంతంలో 2016లో ట్రిపుల్ ఐటీకి అప్పటి సీఎం చంద్రబాబు నాయుడు శంకుస్థాపన చేశారు. ఆ తరువాత వచ్చిన వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యంతో పురోగతి లేకుండా పోయింది. విద్యా వ్యవస్థలో ఎన్నో సంస్కరణలు తీసుకువస్తున్న నారా లోకేష్ దృష్టి సారించి ట్రిపుల్ ఐటీ కనిగిరిలో ఏర్పాటుకు సహకరించాలని కోరారు. ఇందుకు గాను సంబంధిత శాఖ మంత్రి నారా లోకేష్ సమాధానం ఇవ్వడం జరిగింది. కనిగిరిలో ట్రిపుల్ ఐటీ చేపట్టబోతున్నట్లు అలాగే కనిగిరి నియోజకవర్గంలో రిలయన్స్ బయో గ్యాస్ సిఎంజీ తదితర పెద్ద ప్రాజెక్టులు వస్తున్నాయి. దీంతో ఆ ప్రాంత రూపురేఖలు రాబోయే మూడేళ్లలో మారిపోతాయని లోకేష్ తెలియజేశారు.



## ఎన్నికల అఫిడవిట్ ఆధారంగా 45% ఎమ్మెల్యేలు నేర చరితులు



బాపట్ల మేజర్ న్యూస్: దేశవ్యాప్తంగా ఉన్న 4100 ఎమ్మెల్యే లలో 45 % మంది నేర చరితులుగా ఉన్నారన్నారు ఎన్నికల నిఘా వేదిక జిల్లా కన్వీనర్ డాక్టర్ పిసి సాయిబాబు. 45 లో 29% తీవ్రమైన నేరారోపణలను ఎదుర్కొంటున్నారు. ఆంధ్రప్రదేశ్ నుండి ఎన్నికైన ఎమ్మెల్యేల లో అత్యధికంగా 79 % మంది నేర చరిత్ర కలిగి మొదటి స్థానంలో ఉంది. 69 % ఎమ్మెల్యే లతో కేరళ, తెలంగాణా రాష్ట్రాలు రెండవ స్థానం లో వున్నాయి. 65 % ఎమ్మెల్యేల తో బీహార్ మూడో స్థానంలో ఉంది.దేశంలోని 28 రాష్ట్రాలు, 3 కేంద్రపాలిత ప్రాంతాల్లోని అందరి ఎమ్మెల్యేల ఎన్నికల అఫ్ఫిడవిట్ ల ఆధారంగా అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ సంస్థ ఈ విశ్లేషణ చేసింది. దేశ వ్యాప్తంగా ఉన్న అందరి ఎమ్మెల్యేల మొత్తం ఆస్తి 73 వేల 348 కోట్లు. నాగాలాండ్, త్రిపుర, మేఘాలయ రాష్ట్రాల ఉమ్మడి బడ్జెట్ కు ఇది సమానం. దేశవ్యాప్తంగా ఎమ్మెల్యేల సగటు ఆస్తి రు. 17.92 కోట్లు గ ఉందని తెలియజేశారు.

## డ్రైనేజీలో గుర్రపు డెక్క తొలగింపు



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు గ్రామ పంచాయితీ ఏరియాలోని డంపింగ్ యార్డ్ కు తూర్పు వైపున ఉన్న పంచాయతీ డ్రైనేజ్ కాలువ అస్తవ్యస్తంగా కూడుకుని ఉన్నదని గ్రామ సర్పంచ్ ధారా రవికిరణమయ్యి తెలిపారు.గ్రామ ప్రజల కోరిక మేరకు పరిస్థితిని గమనించి మంగళవారం ఈ మేరకు జెసిబి తో గుర్రపు డెక్క ఆకులను,గడ్డితో పేరుకుపోయి డ్రైనేజీ నీటి పారుదల ఆగిపోయి నందున,పక్కన ఉన్న పంట పొలాల్లోకి మురుగునీరు పొర్లిపోవడం వల్ల రైతులు అనేక ఇబ్బందుల పడుతున్న దృష్ట్యా . గ్రామపంచా యతీ ఆధ్వర్యంలో ఆ డ్రైనేజీ కాలువను జెసిబి తో గుర్రపు డెక్క ఆకును,గడ్డిని తొలగించి, డ్రైనేజీ కాలువ పూడిక తీయడం జరిగినదని ఆమె తెలిపారు.ఈ పనులను గ్రామ సర్పంచ్ ధారా రవి కిరణ్మైచెన్నయ్య,ఉప సర్పంచ్ బూర్లె రామ ప్రసాద్,పంచాయతీ సెక్రెటరీ కోట శ్రీనివాసరావు మరియు రైతులు పర్య వేక్షించారు.

## ఘనంగా రజని జన్మదిన వేడుకలు



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల విశ్వహిందూ పరి షత్ సభ్యురాలు సమాజ సేవకురాలు బండ్రెడ్డి రజని పుట్టిన రోజు సందర్భంగా దత్తాత్రేయ గుడిలో సోమేశ్వర స్వామి గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనం తరం రజని పండితులకు పంచాంగం పుస్తకాలు అందచేశారు. విశ్వంభరనంద స్వామి ముఖ్య అతిథిగా వచ్చి ఆశీస్సులు అందచేశారు. ఈ కార్యక్రమంలో బాబునాగేంద్ర , సుబ్బారావు గురుస్వామి, జిల్లెలమూడి గురువు, రామ కృష్ణ భక్త సమాజం బ్రహ్మచారి ప్రశాంత్, జనసేనా నాయకురాలు తులసికుమారి, మాజీ వైస్ చైర్మన్ ప్రమిలా, గిరిజ రాణి, భావనారాయణ, శివనారా యణ, నరేష్, చల పతి, మోహన్ గౌడ్, గోరక్ష ప్రముఖులు, సభ్యులు పాల్గొన్నారు.

## 170 పొగాకు బేళ్ళకు విక్రయాలు

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని పెర్ణమిట్ట పరిధిలో గల ఒంగోలు 1వ పొగాకు వేలం కేంద్రంలో మంగళవారం జరిగిన వేలంలో 170 పొగాకు బేళ్ళకు విక్రయాలు జరిగినవి. చిలంకూరు క్లస్టర్ పరిధిలో226 పొగాకు బేళ్లను వేలానికి అనుమతించారు. వీటిలో 56 పొగాకు బేళ్ళను వివిధ కారణాలుచే తిరస్కరించారు. పొగాకు కిలో వక్కింటికి అత్యధిక ధర రూ.280లు లభించినది. కనిష్ట ధర 260 రూపాయలు పలికినవి. సరాసరి ధర 271.93 పైసలు లభించినవి. వేలంలో 11 కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు. వేలాన్ని నిర్వహణ అధికారి ఎం.రవికాంత్ పర్యవేక్షించారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

అమృతలూరు(భటిప్రోలు) మేజర్‌న్యూస్: ముఖ్య మంత్రి సహాయ నిధి నుండి అమృతలూరు మండలం ఇంటూరు గ్రామానికి చెందిన(ఇరువురు)సింగమనేని సీతామహాలక్ష్మి,షేక్ జానీ,మూల్పూరు గ్రామానికి చెందిన తాళ్లూరి శివ జానకి, మోపర్రు గ్రామానికి చెందిన కొత్త వెంకటేశ్వర్లు,పెదపూడి గ్రామానికి చెందిన షేక్ బాజీ సైదులు అనారోగ్యంతో ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్సలు చేఇంచుసుకున్నారు.చికిత్స కోసం అయిన బిల్లు లను వేమూరు శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు వారి రిఫరెన్స్ లెటర్ ద్వారా సీఎంఆర్‌ఎఫ్ కార్యాలయానికి పంపించారు.తదుపరి ముఖ్య మంత్రి సహాయ నిధి నుంచి చెక్కుల రూపంలో సింగమనేని సీతామహాలక్ష్మి కి రూ 85,558 లు,తాళ్లూరి శివజానకి కి రూ 75,090 లుకొత్త వెంకటేశ్వర్లు కు రూ 75,000 లు, షేక్



బాజీ సైదులు కు రూ 68,916 లుషేక్ జానీ కి రూ 55,280 లు మొత్తం రూ 3,59,844 లు మంజూరు చేసి ఉన్నారు.మంజూరైన మొత్తాన్ని వారికి,వారి కుటుంబ సభ్యులకు చెక్కుల రూపం లో మాజీ మంత్రి,వేమూరు శాసనసభ్యులు ఆనందబాబు మంగళవారం అందించారు.

# 1200 ఓటర్లు మించకుండా పోలింగ్ కేంద్రం: కలెక్టర్

బాపట్ల, మేజర్‌న్యూస్: ఓటర్లు అధికంగా ఉన్న పోలింగ్ కేంద్రాల విభజనపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి చెప్పారు. పోలింగ్ కేంద్రాల విభజనపై రాజకీయ పార్టీల నాయకులు, ఎన్నికల అధికారులతో స్థానిక కలెక్టరేట్లో మంగళవారం కలెక్టర్ సమావేశం నిర్వహించారు. పోలింగ్ కేంద్రాల పరిధిలో 1,200లకు మించి ఓటర్లు ఉండరాదనే నిబంధనలను ఉల్లంఘించారాదని చెప్పారు. 1,200 కు పైగా ఓటర్లు ఉంటే మరొక కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఎన్నికల కమిషన్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిందన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పోలింగ్ కేంద్రాల విభజన ప్రక్రియకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. బాపట్ల జిల్లాలో 12,91,415 ఓటర్లు ఉన్నారన్నారు. అందులో 6,29,578 మంది పురుష ఓటర్లు ఉండగా, 6,61,756 మంది మహిళ ఓటర్లు ఉన్నారని, మిగిలిన 81 మంది ఇతర ఓటర్లు అన్నారని వివరించారు. జిల్లా వ్యాప్తంగా 1,510 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయన్నారు. 1,100 ఓటర్లు లోపు



అన్న పోలింగ్ కేంద్రాలు 1,270 ఉన్నాయన్నారు. 1,101 ఓటర్లకు మించిన పోలింగ్ కేంద్రాలు జిల్లాలో 250 ఉన్నట్లు ప్రాథమికంగా గుర్తించామన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల నాటికి ఓటర్ల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, ఈఆర్వోలు, ఏఈఆర్వోలు, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు షేక్ షఫీ, రాజకీయ పార్టీ నాయకులు బిజెపి రామకృష్ణ, సిపిఎం గంగయ్య, కాంగ్రెస్ డి రవికుమార్, ఆమ్ ఆద్మీ పార్టీ బాలాజీ, బి.ఎస్.పి కోటేశ్వరరావు, టిడిపి షేక్ గౌస్ బాషా, వైసిపి మాల్యాద్రి, జనసేన నామన శివన్నారాయణ, జిడుగు మాధురి, తదితరులు పాల్గొన్నారు.

# నేతన్నలకు మంత్రివర్గ తీర్మానం సంతోషకరం

భట్టిప్రోలు,మేజర్ న్యూస్: చేనేత కార్మికుల గృహాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ను ఆమోదిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో మంత్రివర్గ సమావేశం ఆమోదించటం సంతోషకరమని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు,పంచాయతీ సభ్యులు వంగర వీరయ్య సంతోషాన్ని వ్యక్తపరిచారు. మంగళవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేనేత కుటుంబాలకు ఎంతో ఆనందకరమైన విషయమన్నారు. నారా చంద్రబాబు,నారా లోకేష్,ఎన్నికల ముందు చేసిన వాగ్దానానికి కట్టుబడి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకం అమలుకు క్యాబినెట్ ఆమోదం ముద్ర వేయడం హర్షనీయమన్నారు.రెక్కాడితే గాని డొక్కనుండని చేనేత కార్మికులు మజూరీ లు లేక,చేతినిండా పని అందక పలు



ఇక్కట్లు ఎదుర్కొంటున్నారని వీరయ్య ఆవేదన వ్యక్తపరిచారు.ఈ పరిస్థితులలో నేత కార్మికుల గృహాలకు ఉచిత విద్యుత్ ఇవ్వనుండటం కొంతలో కొంత ఊరట కలిగిస్తున్నదన్నారు. అదేవిధంగా సొసైటీలకు కూడా అందవలసిన బకాయిలను కూటమి ప్రభుత్వం నాయకులు రిలీజ్ చేయాలని వీరయ్య కోరారు.రానున్న రోజుల్లో మాజీ మంత్రి, వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనందబాబు కృషితో నేతన్నలకు మరిన్ని రాయితీలు అందుతాయని వీరయ్య ఆశాభావాన్ని వ్యక్తపరిచారు.ఈ సమావేశంలో పలువురు చేనేత కార్మికులు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో ఐదు రోజుల కార్యశాల

బాపట్ల మేజర్ న్యూస్: బాపట్ల మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో మూడో సంవత్సరం చదువుతున్న కంప్యూటర్ సైన్స్, ఆర్టిఫిషియల్ ఇంటిలిజన్స్, మిషన్ లెర్నింగ్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన విద్యార్థినిలకు ఫైవ్ డేస్ హాండ్స్ %ఆ% కార్యశాల ఏ డబ్ల్యు ఎస్ పవర్ డివోప్స్ సీఐ/సిడి అనుసంధానంతో గిట్ జర్కిన్స్, డోకర్స్, అన్సిబుల్ అంశాలతో నిర్వహించారు. రిసోర్స్ పర్సన్స్ గా బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన కంప్యూటర్ సైన్స్ విభాగా సబ్జెక్ట్ ఎక్స్పర్ట్స్ ఎన్ సుధాకర్( విశ్రాంత ప్రిన్సిపాల్) ప్రొఫెసర్ డాక్టర్ పి. పార్థసారథి (విశ్రాంత), అసోసియేట్ ప్రొఫెసర్ కె మణిదీప్( ఐ క్యు ఏసి కోఆర్డినేటర్ ) విద్యార్థిను లకు కార్యశాల నిర్వహించారు. విద్యార్థినిలకు లేటెస్ట్ టెక్నాలజీ అమెజోన్



వెబ్ సర్వీసెస్, ఇనిస్టాలేషన్ , క్రియేషన్ ఇన్ కుడ్ యూజింగ్ గిట్, జెంటిన్స్, డొకర్స్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల ఎడ్యుకేషనల్ సొసైటీ సభ్యులు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.శ్రీనివాసరావు, ఇన్చార్జి ప్రిన్సిపాల్ ఐ.హరిత, విభాగాధిపతి అసిస్టెంట్ ప్రొఫెసర్ జి. వెంకటేశ్వరి, ప్రోగ్రాం కోఆర్డినేటర్స్ ఎన్. జయ శాంతి, ఝాన్సీ లక్ష్మి, అధ్యాపకులు, విద్యార్థిని లు పాల్గొన్నారు.

# ఈతేరులో నాల్గో విడత సబ్బులు తయారీ శిక్షణ

బాపట్ల రూరల్, మేజర్ న్యూస్: ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, బాపట్ల డాక్టర్ ఎన్టీఆర్ ఆహార విజ్ఞాన శాస్త్ర సాంకేతిక కళాశాల ఆధ్వర్యంలో ఐ సి ఏ ఆర్ షెడ్యూల్డ్ క్యాస్ట్ సబ్ ప్లాన్ 2024-2025 సహకారంతో బాపట్ల జిల్లా ఈతేరు గ్రామంలో మంగళవారం నాలుగవ సహజ సబ్బుల తయారీ శిక్షణా కార్యక్రమం జరిగింది. కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం సర్దార్ బేగ్ అధ్యక్షతన డాక్టర్ ఇ గౌతమి ప్రధాన పరిశోధకురాలు, సహ ప్రధాన పరిశోధకులు డాక్టర్ ఎస్ బ్లెస్సి సాగర్, కె సౌజన్య సహజ సబ్బుల తయారీ శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ ఏ మణి డీన్ ఆఫ్ అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ, ఆంగ్రు, గౌరవ




అతిథులుగా డి సురేష్ కుమార్ డిఆర్డిఏ ఎపిఎం వెలుగు, శివకృష్ణ ఎల్ డి ఎం యూనియన్ బ్యాంక్, గ్రామ సర్పంచి మార్తమ్మ, కే కృష్ణవేణి రిసోర్స్ పర్సన్ హైదరాబాద్ హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం సర్దార్ బేగ్ మాట్లాడుతూ మనకు ఆహారం నీళ్లు ఎంత అవసరమో మన శరీరాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడం కోసం సబ్బు అనేది అంతే అవసరమని అన్నారు.

## కొల్లూరులో గ్రేస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం



కొల్లూరు, మేజర్‌న్యూస్:మండల కేంద్రమైన కొల్లూరు లోని అనారోగ్య కారణంగా చనిపోయిన ఆలూరి. సందరమ్మ, మృతదేహాన్ని మంగళవారం గ్రేట్ ఫౌండేషన్ అధినేత కైతేపల్లి శాలెం షాలేం రాజు సహకారంతో 5,000 రూపాయలు కుటుంబ సభ్యులకు అందజేశారు. అందజేసిన వారిలో గ్రేస్ ఫౌండేషన్ బృందం, అనిల్ తదితరులు ఉన్నారు.

## రికార్డులను పరిశీలించిన ఎంఈఓలు



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: విద్యార్థులకు చదువుతోపాటు మెనూ ప్రకారం ఆహారాన్ని అందించాలని ఎంఈఓ లు ఆర్. శోభాచద్, జి శేషగోపాలం ఉపాధ్యాయులకు సూచించారు. మంగళవారం మండలంలోని అడవులదీవి క్లస్టర్ లో గల తాళ్లతిప్ప ప్రైమరీ పాఠశాలను వార్షిక తనిఖీ సందర్భంగా సందర్శించారు. వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులు రికార్డులను మెయింటినెన్స్ చేసుకోవాలన్నారు. మరియు పాఠశాల సిబ్బందితో మాట్లాడి పాఠశాలలో ఉన్నటువంటి లోపాలను ఏ విధంగా సరి చేసుకోవాలో వారికి వివరించి విద్యార్థుల మరియు ఉపాధ్యాయుల హాజరు పట్టికలను, మి డే మీల్స్ పట్టికులను పరిశీలించి తగిన సూచనలు సలహాలు ఇచ్చి రాగి జావా రుచిని పరిశీలించారు.

## బాల్య వివాహాలు చేయరాదు



కొల్లూరు, మేజర్‌న్యూస్: తల్లిదండ్రులు బాలికలకు యుక్త వయసు వచ్చేవరకు వివాహాలు చేయరాదని కొల్లూరు సెక్టార్ సూపర్వైజర్ విజయలక్ష్మి అన్నారు. మంగళవారం ఎస్సీ కాలనీ అంగన్వాడీ కేంద్రంలో బాల్య వివాహాలపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సమావేశంలో విజయలక్ష్మి మాట్లాడుతూ బాల్య వివాహం చేయుట వల్ల అనారోగ్య సమస్యలు పెరుగుతాయన్నారు.

## 22తో ముగియనున్న గడువు



భట్టిప్రోలు,మేజర్ న్యూస్: బీసీ కార్పొరేషన్,ఈ డబ్ల్యూ ఎస్, కాపు కార్పొరేషన్ కు సంబంధించి స్వయం ఉపాధి రుణాలకు దరఖాస్తు చేసుకునే గడువు ఈనెల 22వ తేదీ ముగుస్తుందని మండల అభివృద్ధి అధికారి ఎస్ వెంక టరమణ మంగళవారం తెలిపారు.ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లా డుతూ భట్టిప్రోలు మండల పరిధిలోని అన్ని గ్రామాలలో అర్హులైన యువతీ యువకులకు తెలియజేయడమై నదన్నారు.



## సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్‌ల సమస్యలను పరిష్కరించాలి

### ప్రమోషన్ ఛానెల్‌ను కల్పించాలి

### కలెక్టర్‌కు ఇంజనీరింగ్ అసిస్టెంట్‌ల సంఘం వినతి

ఒంగోలు, మేజర్‌న్యూస్: న్యాయబద్ధమైన మా సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియాను సచివాలయం ఇంజనీరింగ్ అసిస్టెంట్‌ల సంఘం కోరింది. మంగళవారం ప్రకాశం భవనంలోని కలెక్టర్ ఛాంబర్‌లో మార్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందజేశారు. సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేసి కలెక్టర్‌కు సమస్యలను వివరించారు. ప్రధానంగా సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ఒకటి నాలుగు డిపార్ట్‌మెంట్‌లకు సంబంధించిన పనులు చేపిస్తున్నారని వివరించారు. అయినా కూడా మాకు తగిన ప్రమోషన్ ఛానెల్ లేదని వాపోయారు. తమతో పాటు రిక్రూట్ అయిన తోటి సచివాలయం ఉద్యోగులు చాలా మంది ప్రమోషన్ మీద వెళ్తున్నప్పటికి ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లకు కనీసం ప్రమోషన్ ఛానెల్ కూడా లేని దుస్థితిలో ఇంజనీర్లు ఉన్నారని ఆవేదన వ్యక్త పరిచారు. సచివాలయంలో అన్ని అభివృద్ధి పనులతో పాటు వివిధ సర్వేలు చేయడంలో ఇంజనీర్లు కీలకంగా వ్యవహరిస్తున్నారని వివరించారు. ఒకేసారి 4 ఇంజనీరింగ్ డిపార్టుమెంట్ పనుల చేయాల్సి రావడంతో ఎటు పాలుపోక పనిఒత్తిడితో సతమతం అవుతున్నారని ఇంజనీర్లు ఆవేదన వ్యక్త పరిచారు. ఇంజనీర్లను వారి మాతృశాఖలు అయిన పిఆర్, ఆర్‌డబ్ల్యుఎస్, ఇరిగేషన్, హౌసింగ్ వంటి వివిధ ఇంజనీరింగ్ శాఖలలోకి తమను హేతుబద్ధత చేసి తమకు న్యాయం చేయాలని కలెక్టర్‌ను కోరారు. ఇంజనీర్లు సూచించిన పలు అంశాలు, సమస్యలపై కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో ఇంజనీరింగ్ అసిస్టెంట్లు సంఘం జిల్లా అధ్యక్షుడు పివి శివ సూర్యతేజ, జిల్లా నాయకులు రామాంజనేయులు, వెంకట రమేష్, రాజేష్, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ఉన్నారు.



## రెల్లి ఉపకుల్లాలుగా బేడ జంగాలను చేర్చడంపై హర్షం

ఒంగోలు, మేజర్‌న్యూస్: రెల్లి ఉప కులాలుగా బేడ జంగాలను చేర్చడంపై బేడ జంగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉద్దండి మల్లికార్జునరావు హర్షం చేశారు. మంగళవారం స్థానిక ఎంసీఏ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కూటమి ప్రభుత్వం బేడ జంగాలకు రాష్ట్ర క్యాబినెట్ నందు నిన్న సుదీర్ఘ చర్చలు జరిపి ఎస్సీ వర్గీకరణ నిమిత్తం కులాలను విభజించే ప్రక్రియలో భాగంగా గత కొన్ని సంవత్సరాల నుంచి బేడ జంగం సభ్యులు పడుతున్న ఇబ్బందులను కూడా పరిగణలోకి తీసుకొని వారిని రెల్లి ఉప కులాలుగా బెడజంగాలు చేర్చడం, అలాగే 20వ తారీఖున అది నేషనల్ ఎస్సీ కమిషన్ పంపించడం జరుగుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించడం పట్ల ధన్యవాదాలు తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా బేడజంగంలో చదువుకున్న విద్యార్థులకు కుల సర్టిఫికెట్ లేక ప్రభుత్వ తరఫున వచ్చే అనేక పథకాలను విద్యార్థులకు చేకూరే అనేక వసతులను లేక చాలా ఇబ్బందులు పడటాన్ని రంగరాజు మిశ్రా ఏక సభ్య కమిషన్ ముందల మా సమస్యలు చెప్పుకోవటంతో వాటిని పరిగణలోకి తీసుకొని కుల వర్గీకరణలో ఎస్సీఏలో చేర్చటం మాకు ఎంతో మేలు చేసిన వారయ్యారని ప్రభుత్వాన్ని కొనియాడారు. ముందుగా బిఆర్ అంబేద్కర్ అలాగే నరేంద్ర మోడీ, చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఏక సభ్య కమిషన్ చైర్మన్ మిశ్రాకి అలాగే ఎన్నో సంవత్సరాల నుంచి బేడ జంగం కులానికి అహర్నిశలు కష్టపడిన రాష్ట్ర అధ్యక్షుడు దూపం సత్యంకి పాలాభిషేకాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సెక్రెటరీ మరిపూడి భద్రయ్య, జిల్లా సెక్రెటరీ ఈయనగంటి ఆనందరావు, నాటకం శంకర్ రావు, తోట మల్లికార్జునరావు, కాకుమాను రవి, పడగల చిరంజీవి, బూదూరి కిరణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ, అభివృద్ధి ఫలాలు ప్రజలందరికి అందిస్తా

- ప్రజలు ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తా
- ఇంటర్నేషనల్ డ్రైవింగ్ స్కూల్ కల సాకారం
- సీఎం చంద్రబాబును కలిసిన గొట్టిపాటి లక్ష్మి

దర్శి, మేజర్‌న్యూస్: దర్శి నియోజకవర్గం ప్రజలు కల సాకారం కాబోతుందని,సంక్షేమ, అభివృద్ధి ఫలాలు ప్రజలందరికి అందిస్తామని దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. డాక్టర్ లక్ష్మి మంగళవారం అసెంబ్లీ లాబీలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని మర్యాద పూర్వకంగా కలుసుకొని అసెంబ్లీలో ప్రజా సమస్యలపై జరిగిన చర్చలు, బడ్జెట్ సమావేశాలపై ప్రజల నుండి సానుకూలత వ్యక్తం అవుతున్నట్లు ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మి సీఎంకు, కూటమి ప్రభుత్వానికి అభినందనలు తెలిపారు. ముఖ్యంగా దొనకొండ ప్రాంతంలో సోలార్ పార్కు ఏర్పాటుకు ప్రభుత్వం సానుకూలంగా స్పందించడం అసెంబ్లీలో ప్రకటన చేయడం పట్ల ఆమె ముఖ్యమంత్రికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలు ముందుకు తీసుకు వెళ్లేందుకు ఆయా సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. ముఖ్యంగా మన ప్రభుత్వం దర్శిలో చేపట్టిన ఇంటర్నేషనల్ డ్రైవింగ్ స్కూల్ పనులు తిరిగి పునర్ ప్రారంభించాలని కోరారు. ప్రభుత్వం ఏర్పడిన తొలి రోజుల్లో మనం ఈ ప్రాజెక్టును ముందుకు తీసుకు వెళ్ళేందుకు మీ ద్వారా ప్రభుత్వానికి తెలియజేశామన్నారు. దీనిపై ముఖ్యమంత్రి



సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారని తెలిపారు.వెంటనే దర్శి ప్రాంతా అభివృద్ధిలో కీలకమైన అక్కడి ప్రజల ఆకాంక్షలు కనుగుణంగా ఇంటర్నేషనల్ డ్రైవింగ్ స్కూలు నిర్మాణానికి వెంటనే కార్యరూపం దాల్చాలని కోరారు.రాష్ట్ర ప్రభుత్వం నుండి సంబంధించిన నిధుల మంజూరుకు సిద్ధమని కేంద్రం నుండి రావాల్సిన నిధులు రావాల్సి ఉందని ముఖ్యమంత్రి హామీ ఇచ్చినట్లు డాక్టర్ లక్ష్మి ఈ సందర్భంగా తెలిపారు. అదేవిధంగా నిర్మాణంలో ఉన్న అన్న క్యాంటీన్ ను త్వరితగతిన పూర్తి చేసి అక్కడి ప్రజలకు అన్న క్యాంటీన్ అందుబాటులోకి తేవాలని కూడా ముఖ్యమంత్రి అధికారులను కోరారని తెలిపారు.అదేవిధంగా దొనకొండ వెంకటాచలం పల్లి రెండు లైన్ల రోడ్ల విస్తరణ అవసరమైన 50 కోట్ల నిధులను మంజూరు చేసి దర్శి అభివృద్ధిలో కూటమి ప్రభుత్వం చిర స్థాయిగా నిలవాలని కోరినట్లు డాక్టర్ లక్ష్మి వివరించారు. అదేవిధంగా రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకొని తాగునీటి ఎద్దడి ఏర్పడకుండా నిధులు మంజూరు చేయాలని కూడా కోరినట్లు ఆమె తెలిపారు. దర్శి అభివృద్ధి బాధ్యత మన ప్రభుత్వం తీసుకుంటుందని సంక్షేమ, అభివృద్ధి ఫలాలు ప్రజలందరికీ అందేలా మీరు చూడాలని సీఎం చంద్రబాబు డాక్టర్ లక్ష్మి ని కోరినట్లు ఆమె తెలిపారు.

## పాఠశాలల్లో ఆర్థిక విద్యా కోర్సుల అమలుకు చర్యలేవి: ఎంపి మాగుంట ప్రశ్న



ఒంగోలు, మేజర్‌న్యూస్ : పాఠశాలల్లో ఆర్థిక విద్యా కోర్సుల అమలకు తీసుకుంటున్న చర్యలేవని ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రశ్నించారు. దేశం, ఆంధ్రప్రదేశ్, ప్రకాశం జిల్లాలో పాఠశాలలలో ఆర్థిక విద్యా కోర్సులు ప్రవేశం, విద్యార్థులు, ఉపాధ్యాయుల సంఖ్య, శిక్షణా కార్యక్రమాలు, కేటాయించిన, వాడిన నిధులు, తప్పనిసరి ప్రతిపాదనల గురించి ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లో మాగుంట అడిగిన ప్రశ్నకు కేంద్ర విద్యా శాఖ సహాయక శాఖామంత్రి జయంత్ చౌదరి వివరించారు. దేశంలో అబ్యాసకులకు బహుళ నైపుణ్యం కలిగించుటకు ఆర్థిక విధ్యా కోర్సుల ఆవశ్యకతను నేషనల్ ఎడ్యూకేషన్ పాలసీ -2020 గుర్తించిందని, పాఠశాలలలో ఆర్థికశాస్త్రం, వ్యాపార విద్యా కోర్సుల అంశాలు ఉత్తేజకరమైన రీతిలో వివిధ స్థాయిలలో డబ్బు విలువ, బ్యాంకింగ్, భీమా, ఈ కామర్స్, ఈ బ్యాంకింగ్, డిజిటల్ చెల్లింపులు, ఆన్ లైన్ లావాదేవీలు, ఆర్థిక నిర్ణయాలు వంటి అంశాలు బోధించబడునని తెలిపారు. సమగ్ర శిక్ష పథకం క్రింద పాఠశాలలలో 9 నుండి 12 తరగతుల విద్యార్థులకు వృత్తి విద్యాకోర్సులకు సంబంధించి ఆర్థిక విషయాలు, బ్యాంకింగ్ ఆర్థిక విషయాలు, భీమా సేవలు గురించి తెలియజేయబడుచున్నాయని తెలిపారు. రాష్ట్రాల పంపిన ప్రతిపాదనలను అనుసరించి నిధులు కేటాయించబడునని తెలిపారు. సమగ్ర శిక్ష పథకం క్రింద రాష్ట్రాలకు మొత్తంగా నిధులు ఇవ్వబడునని, తదుపరి జిల్లాలు, బ్లాకులు, ప్రభుత్వ పాఠశాలల వారీగా నిధులు విడుదల చేయబడునని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 2023-24లో రూ.3,873 కోట్లు కేటాయించగా, రూ.2651 కోట్లు ఖర్చు చేయబడగా, 2024-25లో రూ.3557 కోట్లు కేటాయించగా, రూ.1,367 కోట్లు ఖర్చు చేయడం జరిగిందని కేంద్ర మంత్రి తెలియజేశారు.





ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఢిల్లీ పర్యటనలో భాగంగా ఎయిర్‌పోర్టులో మంగళవారం స్వాగతం పలికిన ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఇతర పార్లమెంట్ సభ్యులు

## వేధిస్తున్నాడని ఫిర్యాదు.. పోలీసుల అదుపులో ఉపాధ్యాయుడు

కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఉపాద్యాయుడు రంగారెడ్డి బాలికలను లైంగికంగా వేధిస్తున్నాడని తల్లిదండ్రులు, బంధువులు మంగళవారం పోలీస్టేషన్ లో పిర్యాదు చేశారు. కీచక ఉపాధ్యాయుడిని కఠినంగా శిక్షించాలని పోలీస్టేషన్ ఎదుట ఆందోళన చేపట్టారు. ముస్లింలు స్టేషన్ ఎదుట బైఠాయించి ప్రార్థనలు చేసి నిరసన తెలియజేసారు. ఉపాధ్యాయుడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. పోలీసులు ఉపాధ్యాయుడిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. ఇంచార్జి సిఐ భీమానాయక్ మాట్లాడుతూ పాఠశాలలో లైంగికంగా బాలికలను వేధిస్తున్నాడని పిర్యాదు మేరకు ఉపాద్యాయుడు రంగారెడ్డిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. విచారణ నివేదికను ఉన్నతాధికారులకు పంపడం జరుగుతుందని చెప్పారు.



# ఈసీకు, టెక్నికల్ అసిస్టెంట్లకు షోకాజ్ నోటీస్

- రూ.6,06160 రూపాయలు రికవరీ చెల్లించాలి
- అపరాధ రుసుము కింద రూ.38,400లు చెల్లించాలి
- సామాజిక తనిఖీ బృందం ప్రజావేదికలో బట్టబయలు



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: 2024-25 సంవత్సరాల సంబంధించి మహాత్మ జాతీయ ఉపాధి హామీ పనులలో ఐదు కోట్ల రూపాయలతో చేపట్టిన పనులు ఈనెల 8వ తేదీ నుంచి సామాజిక తనిఖీ బృందం గ్రామాల్లో గ్రామ సభలు ఏర్పాటు చేసి అనంతరం మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ప్రజా వేదిక కార్యక్రమం ఎస్‌ఆర్‌పిటి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ ప్రజా వేదిక కార్యక్రమానికి ఎన్‌ఆర్‌జిఎస్ జిల్లా ప్రాజెక్టు అధికారి జి జోసెఫ్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా 2024-25 సంవత్సరాలు సంబంధించి చేపట్టిన పనుల జాబితాల గ్రామపంచాయతీ వారిగా సామాజిక తనిఖీ బృందం చేపట్టిన సర్వేను అక్కడ జరిగిన పని పనితీరు గురించి జరిగిన అవగాహన తవగల గురించి చదివి వినిపించారు. అందులో భాగంగా ఈ 20 గ్రామపంచాయతీలో జరిగిన ఉపాధి హామీ పనులలో మాస్టర్ లో తేడాలు తక్కువ పని ఎక్కువ రికార్డులో నమోదు చేయడం మొక్కలు లేకపోవడం పేమెంటు చెల్లించడం 70 సంవత్సరాల యశోద వందనం ప్రతి గ్రామపంచాయతీలో 75 మొక్కలు అందించడం వేసిన మొక్కలు జడ కనిపించకపోవడం సమాచారం బోర్డులు ఏర్పాటు చేశారు గానీ మొక్కలు ఎక్కడ కూడా బతికిన పాపాన కనబడలేదని ఈ ప్రజా వేదికలో జిపిలు వారీగా తెలియపరిచారు. జాబ్ కార్డులో అప్డేట్ చేయలేకపోవడం 14 రకాల డాక్యుమెంట్స్ వచ్చి స్థాయిలో లేకపోవడం ప్రతి శుక్రవారం గ్రామస్థాయిలో క్షేత్రస్థాయి సిబ్బంది సమావేశాలు జరపకపోవడం వల్ల అపరాధ రుసుం కింద 38 వేల 400 అదే మాదిరిగా ఆరు లక్షల 60160 రూపాయలు రికవరీ చెల్లించాలని క్షేత్ర సాయి సిబ్బందికి ఈసీతో పాటు మరో నాలుగురు దగ్గర అసిస్టెంట్లకు నోటీసు జారీ చేయడం జరిగిందని ఎస్ఆర్పి టి.వెంకటేశ్వర్లు తెలిపారు. జిల్లా ప్రాజెక్టు అధికారి జి.జోసెఫ్ కుమార్ మాట్లాడుతూ ఇక్కడ ఏం జరుగుతుందో టెక్నికల్ అసిస్టెంట్లు పిలిపించి పొడవు లోతు పని ప్రదేశాల్లో ఏమిటి అని ప్రశ్నిస్తే వారి వద్ద నుంచి సరైన సమాధానం లేక మౌనం పాటించడం పనితీరు బాగాలేదన్నారు. ఆడిట్ కోసం ఉద్యోగాలు చేయకండి చేసే పని సక్రమంగా చేయండి పేమెంట్ చేసేటప్పుడు వేసిన మొక్కలు ఉన్నాయా లేవా ఫోటో తీసుకోవాల్సిన బాధ్యత మీకు లేదా ప్రాజెక్ట్ అధికారి మందలించారు. అయినప్పటికీ సరైన సమాధానం లేకపోవడం పనితీరు బాగా లేకపోవడం ఐదుగురు షోకాష్ నోటీసులు జారీ చేయడం జరిగిందని జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ జి.జోసెఫ్ కుమార్ తెలిపారు. ఈ ప్రజా వేదికలో ఏపీడి వెంకటస్వామి ఎంపీడీవో ఎంవి రమణమూర్తి, ఏపీఓ నాగరాజు పాల్గొన్నారు.

# వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కలిసిన మాజీ ఎమ్మెల్యే అన్నా



మార్కాపురం, మేజర్‌న్యూస్: జిల్లాలోని మేదరమెట్లకు రాజ్యసభ సభ్యులు వైవీ సుబ్బారెడ్డి మాతృమూర్తి పిచ్చమ్మ మరణించగా ఆమె భౌతికకాయానికి వైస్సార్సీపీ అధ్యక్షులు, మాజి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వైయస్ జగన్మోహన్ రెడ్డినిగిద్దలూరు మాజి శాసనసభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త అన్నా రాంబాబు మర్యాదపూర్వకంగా కలిశారు.

# వేసవిలో తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు





కర్లపాలెం, మేజర్‌న్యూస్: వేసవిలో తాగునీటి ఎద్దడి లేకుండా ప్రజలకు అందించేందుకు చర్యలు తీసుకున్నామని జడ్పీ సిఈఓ జ్యోతిబస్సు అన్నారు. కర్లపాలెం మండలం పెదగొల్లపాలెం పంచా యతీలోని రక్షిత మంచినీటి పథకం ను మండల అధికా రులతో కలసి సందర్శించి,పరిశీలించారు. చెరువు, క్లియర్ వాటర్ సంపు,శుద్ధి బావులు, ఓ హెచ్ ఎస్ ఆర్ పరిశీలన చేశారు.ఈ సందర్భంగా జ్యోతి బస్ మాట్లాడుతూ పెదగొల్లపాలెం పథకం నుంచి 16 గ్రామాలకు త్రాగునీరు అందుతుందన్నారు.ఒక్కొక్కరికి రోజుకు 40 లీటర్ల త్రాగునీరు అందించేందుకు చర్యలుతీసుకున్నామన్నారు.చేరులో నిప్పిన ఈ నీటి వలన 3 నెలల వరకు సరఫరా అవుతాయన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ అద్దురి శ్రీనివాసరావు, ఈ ఓ పి ఆర్ డి ఐనంపూడి శ్రీనివాసరావు, ఆర్ డబ్ల్యూస్ ఏ ఈ మంజూర్ బాష ,వసుద,స్కీం నిర్వాహకులు పమిడి రవీంద్ర పాల్గొన్నారు.

# పట్టణంలో బ్లెడ్ బ్యాంక్ ఏర్పాటు చేయాలి: బీజేపీ నాయకులు



గిద్దలూరు, మేజర్‌న్యూస్ : పట్టణ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు అపిసెట్టి ఉదయ్ శంకర్ ఆధ్వర్యంలో మార్కాపురంలో నిర్వహిస్తున్న మన ఆపద్బంధు బ్లెడ్ బ్యాంక్‌ను సందర్శించడం జరిగింది. ఈ సందర్శన ముఖ్య ఉద్దేశం గిద్దలూరు ప్రాంతములో ప్రజలు ఆపరేషన్ సమయాలలో బ్లెడ్ అవసరము అయినా అటు నంద్యాల లేక మార్కాపురం వెళ్ళవలసిన వస్తుంది. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని బ్లెడ్ బ్యాంక్ ఏర్పాటుకు అవసరమైన అన్ని అనుమతులు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు బ్లెడ్ డొనేట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా మైనార్టీ అధ్యక్షులు షేక్ ఖాదర్ వలీ షఫీ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా భవనాసి వెంకట రామాంజనేయులు మాట్లాడుతూ గిద్దలూరు పట్టణంలో బ్లెడ్ ఏర్పాటుకు ఏంఎల్ఎ అశోక్ రెడ్డి చొరవ తీసుకుని బ్లెడ్ ఏర్పాటుకు చర్యలకు అధికారులకు సూచించాలని కోరడం జరిగింది.

# రాజకీయ క్రీడల్లోనూ రాణిస్తున్న ఎమ్మెల్యే వేగేశన







బాపట్ల, మేజర్‌న్యూస్: విజయవాడలోని ఇందిరా గాంధీ స్టేడియంలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల కోసం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకగా చేపట్టిన ఏపీ లెజిస్లేటర్స్ స్పోర్ట్స్ మీట్-2025లో పోటీల్లో సహచర ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ లతో కలిసి బాపట్ల నియోజకవర్గం ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు పాల్గొన్నారు. క్రీడా పోటీలను సభాపతి అయ్యన్న పాత్రు డు, ఉపసభాపతి రఘురామ కృష్ణంరాజు ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈ క్రీడా, సాంస్కృ తిక కార్యక్రమాలను నిర్వహించడం చాలా సంతోష దాయకం అన్నారు. గతంలో ఎన్టీఆర్ ఆధ్వర్యంలో ప్రారంభమైన ఈ క్రీడా సాంప్రదాయం నేడు కూటమి పాలనలో మరోసారి ప్రారంభం కావడం శుభపరిణామం అన్నారు. క్రీడల ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవడంతో పాటు, ప్రజాప్రతినిధుల మధ్య ఐక్యతను పెంపొందించ డమే లక్ష్యంగా మూడు రోజుల పాటు ఈ క్రీడలను నిర్వహించడం సంతోషంగా ఉందని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు మూడు రోజుల పాటు ఇలాంటి కార్యక్ర మాలు ఆటవిడుపుగా ఉంటాయని,మానసిక ఉల్లాసా నికి ఉపయోగపడతాయని ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు తెలిపారు.లెజిస్లేటర్స్ స్పోర్ట్స్ మీట్ సందర్భ ంగా సహచర శాసనసభ్యులతో కలిసి సరదాగా గడిపారు.

# ఏపి లెజిస్లేటర్ స్పోర్ట్స్‌మీట్‌లో ఎమ్మెల్యే ఎం.ఎం.కొండయ్య



చీరాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చీరాల విజయవాడలోని ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో ఏపీ రాష్ట్ర ప్రభుత్వం తొలిసారిగా నిర్వహించిన ఏపీ లెజిస్లేటర్ స్పోర్ట్స్ మీట్‌లో చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు నేతృత్వంలో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు పలు రకాల క్రీడా పోటీలలో నిర్వహించారు. మహిళా ప్రతినిధులకు సపరేటుగా ఈ క్రీడా పోటీలు నిర్వహించారు. సహచర ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలతో కలిసి చీరాల శాసనసభ్యులు మాలకొండయ్య తన క్రీడా స్ఫూర్తిని చాటారు.

# హ్యాట్సాఫ్ తహసీల్దార్




దర్శి, మేజర్‌న్యూస్: ప్రజలు తమ సమస్యలు పరిష్కారం కోసం కార్యాలయాలు చుట్టూ చెప్పులు అరిగేలా తిరిగే ఈ రోజులలో వినూత్న కార్యక్రమంను దర్శి తహసీల్దార్ శ్రావణ్ కుమార్ శ్రీకారం చుట్టారని, ఆయన చేపట్టిన కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా అధికారులకు ఆదర్శం కావాలని మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య అన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ప్రజలు రెవిన్యూ సమస్య లు పరిష్కారం కోసం అధికారులు చుట్టూ తిరిగే వారని అ విధానానికి తహసీల్దార్ శ్రావణ్ కుమార్ స్వస్తి చెప్పి ఇంటింటికి తిరిగి సమస్యలు పరిష్కరిస్తున్నారని చైర్మన్ అన్నారు. ప్రభుత్వాలు ప్రవేశ పెట్టె కార్యక్రమలనే సరిగా నిర్వహించని అధికారులకు మేలు కొల్పు కావాలన్నారు. ప్రజా సమస్యలు పరిష్కరించాలనే సంకల్పంతో ఇంటింటికి రెవిన్యూ కార్యక్రమం ను శ్రవణ్ కుమార్ చేపట్టారని అన్నారు. ఇంటింటికి రెవిన్యూ కార్యక్రమంను చేపట్టి పట్టణం లో అన్ని వార్డులు తిరుగుతూ సమస్యలు తెలుసుకొని సమస్య లు పరిష్కరిస్తున్న తహసీల్దార్ హ్యాట్సాఫ్ అని చైర్మన్ అన్నారు. నెల రోజులు పాటు ఇంటింటికి రెవిన్యూ కార్యక్రమం చేపట్టి సమస్యలు పరిష్కరిస్తున్న తహసీల్దార్ సేవ నీరతిని ప్రజలు అభినందిస్తున్నారు.అందులో భాగంగా మంగళవారం ఇంటింటికి రెవెన్యూ కార్యక్రమం దర్శి నగర పంచాయతీ నందు 2వ వార్డులో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దర్శి నగర పంచాయతీ వీఆర్వోలు గ్రామ సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి మహిళా చరవాణిలో శక్తి యాప్ నిక్షిప్తంపై ఎస్పీ ఆదేశాలు



బాపట్ల, మేజర్‌న్యూస్: మహిళలకు అండగా శక్తి మొబైల్ యాప్ ఉంటుందని జిల్లా ఎస్పీ తుషార్ డూడి తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లాలో ఏర్పాటు చేసిన శక్తి బృందాలు మంగళవారం రైల్వే స్టేషన్ లు, బస్టాండ్ లు, ఇతర ముఖ్యమైన కూడళ్లను, ప్రదేశాలను సందర్శిస్తూ మహిళలకు శక్తి మొబైల్ యాప్ యొక్క ప్రాముఖ్యత దాని ఆవశ్యకత గురించి విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మహిళల మొబైల్ ఫోన్ లలో శక్తి యాప్ నిక్షిప్తమై ఉంటే ఆపద సమయాల్లో రక్షణగా అండగా మీతో పోలీస్ ఉన్నట్లేనన్నారు. ఆపద సమయాల్లో శక్తి యాప్ లోని ఎస్.ఓ.ఎస్. బటన్ ను ప్రెస్ చేస్తే క్షణాల్లో పోలీసు బృందాలు వారు వున్న ప్రాంతానికి చేరుకొని, రక్షణగా ఉంటాయన్నారు. శక్తి మొబైల్ యాప్ లో అనేక సేవలు నిక్షిప్తమై ఉన్నాయన్నారు. దీని ద్వారా నైట్ షెల్టర్ల వివరాలను, ఫ్యామిలి కౌన్సిలింగు, సేఫ్ ట్రావెల్, సమీపంలోని పోలీసు స్టేషన్ ల ఫోను నంబర్లు, హెల్ప్ లైను నంబర్లు, వాట్సాప్ గవర్నెన్స్ సేవలను పొందవచ్చునన్నారు. మహిళలు ఒంటరిగా ప్రయాణించే సమయంలో యాప్ లోని సేఫ్ ట్రావెల్ ను ఆన్ చేసుకొంటే, వారు సురక్షితంగా గమ్య స్థానంకు చేరుకొనే వరకు వారి ప్రయాణంపై పోలీసు శాఖ నిఘా పెడుతుందన్నారు. ఎవరైనా ఆపదలో ఉంటే తక్షణ రక్షణ కోసం యాప్ లోని ఎస్ఓఎస్ బటన్ ప్రెస్ చేస్తే పోలీస్ బృందాలు వారికి రక్షణగా నిలిచే అవకాశం ఉంటుందన్నారు. ప్రతీ మహిళ, విద్యార్థిని స్వచ్ఛందంగా తమ మొబైల్ ఫోన్ లలో తప్పనిసరిగా శక్తి యాప్ ను నిక్షిప్తం చేసుకోవాలని జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు. శక్తి బృందాల ద్వారా జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాలను, బస్టాండులు, రైల్వే స్టేషన్లు, ముఖ్యమైన కూడళ్ళు, కళాశాలలు సందర్శించి, మహిళలకు, విద్యార్థినులకు శక్తి మొబైల్ యాప్ గురించి విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నామన్నారు. జిల్లాలో మొత్తం 5 శక్తి బృందాలు ఉన్నాయన్నారు.

# కరేడు జడ్.పి.హెచ్.ఎస్‌లో స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్ ప్రారంభం



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని కరేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్లను ప్రారంభించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పొన్నూరు శ్రీనివాసులు మంగళ వారం తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పిఎం శ్రీ పథకంలో భాగంగా విద్యార్థులలో క్రమశిక్షణ, దేశభక్తి, స్వీయ రక్షణ, సేవ గుణం, నాయకత్వ లక్షణాలు పెంపొందించడం లో పాఠశాలలో 16మంది బాలురు స్కౌట్స్ యూనిట్‌ను, 16మంది బాలికలతో గైడ్స్ యూనిట్ ను ప్రారంభించారు.

స్కౌట్స్ యూనిట్ కెప్టెన్‌గా పాఠశాల ఇంగ్లీషు ఉపాధ్యాయులు ఐ.రవిచంద్ర, గైడ్స్ యూనిట్ కెప్టెన్‌గా బయాలజీ సైన్స్ ఉపాధ్యాయురాలు వి.ప్రసన్న లక్ష్మి బాధ్యతలు స్వీకరించారు. స్కౌట్స్ అండ్ గైడ్స్ సర్టిఫికెట్ పొందిన వారికి విద్యా అవకాశాలో 0.5 శాతం, ఉద్యోగ అవకాశాలో 2 శాతం రిజర్వేషన్ల సౌకర్యం వర్తిస్తుంది.

పాఠశాల బాల బాలికలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని వ్యక్తిగత అభివృద్ధితోపాటు రిజర్వేషన్ సౌకర్యం వినియోగించుకోవాలని తెలిపారు. పాఠశాలలో స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్లు ప్రారంభించడం పట్ల పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ కె.బాలేశ్వరరావు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# మహిళల భద్రతకు శక్తియాప్ రక్షణ కవచం: డీఎస్పీ నాగరాజు



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: పట్టణంలోని పోలీస్ స్టేషన్లో జరిగిన మీడియా సమావేశంలో మార్కాపురం డీఎస్పీ నాగరాజు మాట్లాడుతూ మహిళల రక్షణ కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇటీవల మార్కాపురంలో శక్తి యాప్‌ను లాంఛనంగా ప్రారంభించారని తెలిపారు. ప్రతి ఒక్క మహిళ మొబైల్లో శక్తి యాప్ డౌన్ లోడ్ చేసుకుని ఆపద సమయంలో పోలీసు వారి తక్షణ సహాయం పొందగలరని డి.ఎస్.పి అన్నారు. ఈ యాప్ ద్వారా మహిళలు అత్యవసర పరిస్థితుల్లో తమ లొకేషన్‌ను షేర్ చేయడం ద్వారా కంట్రోల్ రూమ్‌కు సమాచారం అందుతుంది. అక్కడి నుంచి తక్షణమే స్థానిక పోలీసులకు సమాచారం అందించి, అవసరమైన సహాయాన్ని అందించనున్నారు. ప్రకాశం జిల్లా ఎస్పీ దామోదర్ ఆదేశాల మేరకు జిల్లాలో మొత్తం ఆరు శక్తి యాప్ టీములు పనిచేస్తున్నాయి. అలాగే, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మహిళలు, బాలికల భద్రత కొరకు శక్తి యాప్‌ను ప్రవేశపెట్టిందని ఈ యాప్ ప్రధానంగా మహిళలపై జరిగే వేధింపులు అత్యాచారాలు ఇతర సంఘటనలను నివారించడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్క మహిళ, విద్యార్థులు బాలికలు వారి మొబైల్‌లోకి శక్తి యాప్‌ను డౌన్ లోడ్ చేసుకుని ఆపద సమయంలో పోలీసువారి తక్షణ సహాయం, సహకారం పొందాలని పేర్కొన్నారు. సబ్ డివిజన్లో రాజమోహన్ మరియుహ్యూమన్ టీములుప్రత్యేకంగా సేవలందిస్తున్నాయని అధికారులు తెలిపారు. డీఎస్పీ నాగరాజు మాట్లాడుతూ, మహిళల భద్రత కోసం ఈ యాప్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. ప్రతి ఒక్కరూ దీన్ని డౌన్‌లోడ్ చేసుకుని, అవసరమైన సందర్భాల్లోవినియోగించుకోవాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం డీఎస్పీ నాగరాజు, పెద్దదోర్నాల ఎస్ఐ వి.మహేష్, ఎర్రగొండపాలెం సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రభాకర్ రావు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమాన్ని సజావుగా అందించడానికి స్కానర్ల పంపిణీ



కొమరోలు, మేజర్‌న్యూస్: ప్రభుత్వ కార్యక్రమాలు సక్రమంగా నిర్వహించడానికి లబ్ధిదారులకు అందించాల్సిన సంక్షేమాన్ని సజావుగా చేర్చడానికి, ప్రభుత్వం సచివాలయ సిబ్బందికి స్కానర్ లను పంపిణీ చేసినట్లు అందులో భాగంగానే అన్ని పంచాయతీ కార్యదర్శులకు స్కానర్లను మంగళవారం స్థానిక ఎంపీడీవో మస్తాన్వలి చేతుల మీదుగా అందజేశారు. ప్రధానంగా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో స్కానర్‌లతో కొంత ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితిని ప్రభుత్వం గమనించి, సిబ్బందికి సరిపడేలా స్కానర్లు పంపిణీ చేసినట్లయితే పెన్షన్ల పంపిణీలో ఎటువంటి జాప్యం లేకుండా ఉంటుందన్న ఉద్దేశంతో ఏర్పాటు చేశారని, అలాగే ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను సర్వేలను నిర్వహించడానికి కూడా స్కానర్‌లతో అవసరమై ఉన్నందున మండలానికి సుమారు 109 స్కానర్ లను ప్రభుత్వం నుంచి అందజేయడం జరిగిందని వాటిని ఆయా పంచాయతీ కార్యదర్శులకు అందజేశామని ఇంకా అవసరమేమైనా ఉంటే అధికారుల దృష్టికి తీసుకువెళ్లి వాటిని కూడా పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన తెలియజేశారు. కావున సిబ్బంది అందరూ కూడా ప్రభుత్వం అందించిన స్కానర్‌లను సరైన విధంగా ఉపయోగించి, సర్వేల విషయంలో కానీ, పెన్షన్ల విషయంలో కానీ ఎటువంటి జాప్యం లేకుండా బాధ్యతగా వ్యవహరించి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పంటల్లో తగిన మోతాదుగా ఎరువులు వాడాలి : ఏడీఏ




సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రైతులు వేసిన పంటలకు తగిన మోతాదులో ఎరువులు వాడకం వలన నేల సారవంతంగా ఉంటుందని కనిగిరి వ్యవసాయ సహాయ సంచాలకులు ఇ.వి.రమణ అన్నారు. పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని చెన్నపునాయునిపల్లె, రేగులచెలక రైతుసేవా కేంద్రాల గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ముందుగా ఆయా గ్రామాలలో మొక్కజొన్న, వరి పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా పంటల్లో తెగుళ్ల నివారణకు అధిక దిగుబడి సాధించడానికి తీసుకోవలసిన మెళకువలు అదేవిధంగా సస్యరక్షణ చర్యలు గురించి రైతులకు వివరించారు. రైతులు ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేయించుకోవాలని కందులను ప్రభుత్వం నిర్ణయించిన ధర 7550 రూపాయల చొప్పున ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలని తెలిపారు. ఈ సందర్భంగా రైతులకు ప్రభుత్వం 50శాతం రాయితీపై వ్యక్తిగత వ్యవసాయ పనిముట్లు ఇస్తున్నట్లు అవసరమైన రైతులు దరఖాస్తు చేసుకోవాలని సూచించి వ్యవసాయ పథకాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ ఇ.వి.రమణ, మండల వ్యవసాయ అధికారి బి.సంపత్ కుమార్,ఎంపిఇఓ పావలి శ్రీనివాసులు, వ్యవసాయ సిబ్బంది యం.వెంకటేశ్వర్లు, వి.చిరంజీవి, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నిబంధలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

- డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో 16 మంది జరిమానా, వారిలో ఒకరికి జైలుశిక్ష
- ఒంగోలు ట్రాఫిక్ సిఐ పాండు రంగారావు




ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రతీ ఒక్క వాహనదారుడు ట్రాఫిక్ నిబంధలను పాటించాలి, లేకుండా ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని ఒంగోలు ట్రాఫిక్ సిఐ పాండురంగారావు హెచ్చరించారు. జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఆదేశాల మేరకు విజిబుల్ పోలీసింగ్, వాహన తనిఖీలలో భాగంగా ఒంగోలు ట్రాఫిక్ పోలీసులు తనిఖీలు ముమ్మరం చేశారు. ఈ క్రమంలో మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన వారిలో 16 మందిని మంగళవారం స్పెషల్ జేఎస్‌సిఎం మేజిస్ట్రేట్ వి.ఎస్ రామారావు వద్ద హాజరు పరిచారు. వారిలో 15 మంది వాహనదారులకు రూ 41,000 జరిమానా, ఒక్క వాహనదారుడైన కోండ్రు మహేష్ రూ. 4,000 జరిమానా, 5 రోజులు బెయిలు లేని జైలు శిక్షను విధించారు. ఇందులో భాగంగా ఎవరు కూడా మద్యం సేవించి వాహనాలు నడపరాదని, హెల్మెట్ లేకుండా, సీట్ బెల్ట్ ధరించకుండా వాహనాలు నడపరాదని, ట్రిపుల్ రైడింగ్, రాష్ డ్రైవింగ్ చేయరాదని, వాహనాలను అతి వేగంగా నడపరాదని, వాహనదారులందరూ రూల్స్‌ను సురక్షితంగా గమ్యం చేరుకోవాలని ఒంగోలు ట్రాఫిక్ సిఐ పాండు రంగారావు ఈ సందర్భంగా తెలిపారు.

# నేడే శ్రీదేవి భూదేవి సమేత ఉగ్రనరసింహస్వామి మహోత్సవం



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మండ లంలోని గుట్టల ఉమ్మడి వరం కండ్లేరు సమీపంలో గల గుట్టలపై స్వయంభూగా వెలసిన శ్రీదేవి భూదేవి సమేత ఉగ్ర నరసింహస్వామి 21వ వార్షికోత్సవం ఈనెల 17 నుండి ప్రారంభమై 19 వరకునిత్య పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా 19వ తేదీ లక్ష్మీ గణపతి పూజా కార్యక్రమం ప్రారంభమై స్వామివారికి బుధవారం కళ్యాణ మహోత్సవం వేద పండితులతో మేళతాళాల మధ్య ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రం లోని 13 జిల్లాల నుండి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శించుకుంటారు. అనంతరం స్వామి అమ్మవార్ల కల్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తారు ఎంతో మహిమాన్విత గల ఉగ్ర నరసింహ స్వామి వారల ను దర్శించుకుని మనసులో భక్తులు కోరుకున్న కోరికలు నెరవేరుతుంటాయి. అధిక సంఖ్యలో వచ్చి స్వామివారిని దర్శించుకుంటారు అనంతరం శాస్త్రవేత్తంగా స్వామి వారి కల్యాణాన్ని నిర్వహించి దర్శించి వచ్చిన వారికి తీర్థప్రసాదాలు అందించి వేద పండితులు ఆశీర్వదిస్తారు. స్వామివారిని దర్శించి వచ్చిన భక్తులకు కొందరు భక్తులు, దేవాలయ వంశపారంపర్య ధర్మకర్తలు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.

ఈ క్రమంలో 19వ తేదీ రాత్రికి గుట్టల ఉమ్మడివరం గ్రామస్తులు స్వామివారి ఆలయ సమీపంలో విద్యుత్తు కాంతులతో ప్రభలు ఏర్పాటు చేశారు. దీంతోపాటు పాట కచేరీలు కూడా గ్రామస్తులు నిర్వహిస్తున్నారు వైభవంగా జరిగే ఈ మహోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో వస్తున్నారు. అందుకు ధర్మకర్తలు, గ్రామస్తులు సేవా కార్యక్రమాలను కూడా నిర్వహిస్తున్నారు.

# ప్రతి రైతు పొలం రిజిస్ట్రేషన్ చేసుకోవాలి




కొత్తపట్నం, మేజర్‌న్యూస్: మండలంలోని రైతులందరూ తమ భూములను రిజిస్ట్రేషన్ చేసుకోవాలని వ్యవసాయ అధికారి మోహన్‌రెడ్డి తెలిపారు. మంగళవారం అల్లూరులో వ్యవసాయ, అనుబంధ శాఖల ఆద్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది. ఇందులో మండల వ్యవసాయాధికారి మోహన్ రెడ్డి మాట్లాడుతూ రైతులు రబీలో సాగు చేసిన పంటలను ఈ పంట ద్వారా నమోదు పూర్తి అయినదని, గ్రామ సభల ద్వారా రైతు సేవా కేంద్రాలలో జాబితాలు రైతులకు అందుబాటులో ఉంచామని తెలిపారు. అలానే ప్రతీ రైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని చెప్పారు. తద్వారా 14 అంకెల యూనిట్ నెంబర్ వస్తుందని చెప్పారు. ఆ నెంబర్ ద్వారా వ్యవసాయ అనుబంధ శాఖల పథకాల అమలుకు ఉపయోగపడుతుందని తెలిపారు. అలాగే అల్లూరు పశు వైద్యాధికారి శోభ మాట్లాడుతూ మండలంలో ఉన్న అన్ని పశువులకు నట్టల నివారణకు మందులు, సబ్సిడీ నందు మేత దాణా, ఛాప్ కటర్స్, మేత జొన్న విత్తనాలు కొరకుఆఫీసులో నమోదు చేసుకోవాలని కోరారు. ఫిషరీస్ అసిస్టెంట్ ఆంజనేయులు, మండల వ్యవసాయ విస్తారణ అధికారి అజయ్, గ్రామ వ్యవసాయ సహాయకులు టీవీ నాగలక్ష్మి, రైతులు పాల్గొన్నారు.

## ఏపి అసెంబ్లీ ఫొటో సెషన్‌లో బాపట్ల ఎమ్మెల్యే



బాపట్ల, మేజర్‌న్యూస్: ఏపీ అసెంబ్లీ ఆవరణలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు ఫొటో సెషన్ నిర్వహించారు. మొదటి వరుసలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, స్పీకర్ అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు, మంత్రులు పాల్గొన్నారు. సీనియారిటీ ప్రకారం ఎమ్మెల్యేలు 2, 3, 4 వరుసల్లో కూర్చున్నారు. నాలుగో వరుస మధ్యలో బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ ఉన్నారు.

## నేటినుంచి వెల్లటూరులో సహజ యోగ ధ్యాన కార్యక్రమం



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండలం వెల్లటూరు రోడ్డు నందు గల ఆర్యవైశ్య కళ్యాణ మండపం లో మార్చి 19,20 తేదీలలో సాయంత్రం గం 5 లకు సహజయోగప్రదాత మాతాజీ నిర్మలాదేవి ఆశీస్సులతో జరుగనున్నదని,సహజ యోగ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రతినిధి చిట్టినేని వెంకట్రావు మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సహజ యోగ ధ్యానము ద్వారా జ్ఞాపకశక్తి పెరుగుతుందన్నారు. చురుకుదనం,ఆత్మవిశ్వాసం, భావవ్యక్తీకరణ అభివృద్ధి చెందునన్నారు.దుర్వ్యసనాల నుండి విముక్తి కలుగుతుందన్నారు. సృజనాత్మకత,లలిత కళలు మెరుగవుతాయని, సంతృప్తి,ప్రశాంత జీవనం అలవడుతుందని పేర్కొన్నారు.శారీరక, మానసిక,రుగ్మతల నుండి విముక్తి కలుగుతాయన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొడాలి సరళ పాల్గొంటారని తెలియజేశారు.

## ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ క్రికెట్ పోటీల్లో ఎమ్మెల్యే బిఎన్



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల క్రికెట్ పోటీల్లో మంగళవారం సహచర ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీతో కలిసి సంతనూతలపాడు శాసనసభ్యులు బి.ఎన్.విజయ్ కుమార్ పాల్గొన్నారు.

## ఉల్లాస్‌పై ఎంపిడివో సురేష్‌బాబు అధ్యక్షతన సమీక్ష



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎంపీడీవో డి.సురేష్ బాబు అధ్యక్షతన ఉల్లాస్ కార్యక్రమంపై సమీక్ష నిర్వహించారు. నిరక్షరాస్య మహిళలను అక్షరాస్యులుగా తీర్చిదిద్దే కార్యక్రమం ఈ ఉల్లాస్ ముఖ్య ఉద్దేశం. రాత్రి వేళల్లో మహిళలకు వాలంటరీ ద్వారా గత రెండు నెలలు నుండి విద్య నేర్పిస్తున్నారు. విద్య నేర్చుకున్న మహిళలకు ఈనెల 23వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు పరీక్ష నిర్వహించనున్నట్టు ఎంపీడీవో సురేష్ బాబు పేర్కొన్నారు. వెలుగు సిసిలు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు వీటికి ఇన్విజిలేటర్లుగా వ్యవహరించనున్నారు. ఈ పరీక్షలు పగడ్బందీగా నిర్వహించేందుకు సమావేశంలో నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సమావేశంలో అడల్ట్ ఎడ్యుకేషన్ సూపర్వైజర్ కే.జ్యోతి, ఎంఈఓ డి.వెంకా రెడ్డి, వెలుగు ఏటీఎం టి.బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# భూముల రీసర్వేతో రైతులు ఆవేదన





- మా పొలాలు కాపాడండి అంటూ అధికారులను వేడుకుంటున్న రైతులు
- ఎన్నో సంవత్సరాల నుండి సాగు చేసుకుంటున్నామని రైతులు ఆవేదన
- ఈ భూములకు భూమి శిస్తు చెల్లిస్తున్నాం
- కూటమి ప్రభుత్వమే ఆదుకోవాలని రైతులు వేడుకోలు

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: రేపల్లె-నిజాంపట్నం-బాపట్ల రైల్వే లైన్ పడుతుందని సంతోషించాలో లేక తమపంట పొలాలు దక్కకుండా పోతాయని ఆందోళన చెందాలో తెలియక ఈ ప్రాంత రైతులు కొందరు నిరాశ నిస్పృతిలో కొట్టుమిట్టాడుతున్నారు. ఈ ప్రాంత చిన్న చిన్న కారు రైతులు కథనం మేరకు రేపల్లె నియోజకవర్గ పరిధిలోని నిజాంపట్నం మండలం ముత్తుపల్లి గ్రామం రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్లు 94 ,96, 98, 108, 109,110,111,112,113,114, 115,116, లా లోని య 109 ట్లు భూమిని సుమారు 50 మంది రైతులకు 1956వ సంవత్సరంలో ఆంధ్రా యాక్ట్ 37 ప్రకారం ఉన్న ఈనాం చట్టాన్ని రద్దు పరుస్తూ 1969వ సంవత్సరంలోఈనాంభూమి సర్వే చేసే సమయంలో పాత సర్వే నెంబర్లను కరెక్షన్ స్టేట్మెంట్ ద్వారా కొత్త నెంబర్లుగా మార్పు చేస్తూ అప్పటి నిజాంపట్నం మండలం రెవెన్యూ



అధికారి వారి ఉత్తర్వులు ఆర్సి నెంబర్ 4676/1980ది 23-12-1987న ఎఫ్ ఎల్ ఆర్ ద్వారా రైతులకు పట్టాలు మంజూరు చేశారు. ఇదే భూమి గుంటూరు జిల్లా సర్వే, భూ రికార్డుల సహాయ సంచాలకులు ఆర్. సి.నెంబ:బి1-844/92,ది 28-8-1995వ సర్వే ప్రకటన ద్వారా ఆమోదించారు. అప్పటినుంచి ఈ రైతు వారి పట్టా భూములను రైతులు క్రయ విక్రయాలను సబ్ రిజిస్టర్ వారి కార్యాలయంలో జరుపుకుంటున్నారు. రెవెన్యూ రికార్డుల ప్రకారం పట్టాదారు పాసుపుస్తకాలు వన్ బి అడంగల్ కలిగియుండి ప్రభుత్వానికి ప్రతి సంవత్సరం భూమిశిస్తూ చెల్లిస్తున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం 2025 వ సంవత్సరంలో భూములు రీ సర్వే నిర్వహించే క్రమంలో ఈ భూమి చవిటి, పోరంబోకు అయి ఉందని ఈ భూమిపై ఎలాంటి హక్కు రైతులకు లేదంటూ రెవెన్యూ అధికారులు చెప్పడంతో కంగు తిన్న రైతులు లబోదిబోమంటున్నారు. ఏటా రెండు పంటలు పండే భూమి చవటి భూమి ఎలా అవుతుందంటూ రైతులు అధికారులను నిలదీస్తున్నారు. ఈ భూమిలన్నీ రైతు వారి పట్టా భూములేనంటూ రైతులు చెబుతున్నారు. కాగా ముత్తుపల్లి అగ్రహారంలోని ఈ భూములనుంచే రైల్వే లైను వెళ్తుండడంతో ప్రభుత్వం ఏదో ఒక వంకతో తమ భూములు లాగేసుకోవాలని చూస్తుందంటూ గుసగుసలు వినిపిస్తున్నాయి.

# కాలిపోయిన పొగాకు బ్యారన్ పరిశీలన



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని రామచంద్రపురం గ్రామంలో అకస్మాత్తుగా ఒకే చోట నాలుగు పొగాకు బ్యారని పూర్తిగా అగ్నికి ఆహుతయ్యింది. ఈ విషయం తెలుసుకున్న మండల వ్యవసాయ శాఖ అధికారి డి.యుగంధర్ రెడ్డి మంగళవారం రామచంద్రపురం గ్రామంలో అగ్నికి ఆహుతి అయిన పొగాకు బారినీలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రావి పద్మ వనం వెంకట్రావు, రావి ఆదెమ్మ, నేతి మాలకొండయ్య, నర్రా శ్రీని వాసులు, నర్ర మురళి, పావులూరి రామారావు,పావులూరి వెంకటేశ్వర్లు వీళ్ళందరూ బాధితులు రైతులని వీళ్ళందరూ కలిసి నాలుగు పొగాకు బ్యానర్లతో పొగాకు కాల్పులు చేసు కుంటూ ఉండగా లోపల సుమారు 10 క్వింటాల పొగాకు ఉంటుందని దాని విలువ మూడు లక్షల వరకు ఉంటు ందని గుర్తించడం జరిగింది అన్నారు. అలాగే చెక్క కమ్మల విలువ లక్ష రూపాయలు గొట్టాలు విలువ రూ.20వేలు, పొయ్యి విలువ రూ.50వేలు, అలాగే గోడలు తిరిగి నిర్మించ డానికి కట్టుబడితో పాటు పది లక్షలు వరకు ఉంటూ అవుతుందని అల్లుడు కర్రకి రూ.50వేలు, పులికి రూ.3వేలు కట్టర్స్ రేకులు కలిపి లక్ష రూపాయలు వెలసి ఒక్క నష్టం జరిగిందని నాలుగు పొగాకు బేరని సుమారు 68 లక్ష రూపాయలు నష్టపోయామని రైతులు వాపోయారు పోతి వివరాలు ఉన్నతాధికాలకు దృష్టికి తీసుకువెళ్తామని ఆయన సందర్భంగా రైతులకు పలు సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు.

# అటెండర్ లేక ఇబ్బందులు పడుతున్న కార్యాలయ సిబ్బంది



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో గత నాలుగు సంవత్సరాల నుంచి అటెండర్ లేక పలు ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి చోటుచేసుకుంది. ఇక్కడ ఈ కార్యాలయంలో నలుగురుఅటెండలకు ప్రభుత్వం నియమించింది. అయితే ఇక్కడ పగలు ఇద్దరు రాత్రి డ్యూటీకి మరో ఇద్దరిని కేటాయించడం అయితే గత నాలుగు సంవత్సరాల నుంచి ఇక్కడ నలుగురు అటెండలు ఇక్కడ విధులు నిర్వహించాల్సింది ఉండగా 2024 సంవత్సరంలో ఒక అటెండర్ మాత్రమే ఇక్కడ విధులు చేపట్టేది అయితే గత ఎనిమిది నెలల క్రితం ఉన్న అటెండర్ కూడా మరో మండలానికి బదిలీపై వెళ్లాను అప్పటినుంచి ఇప్పటిదాకా సుమారు ఈ ఎంపీడీవో కార్యాలయంకు అటెండర్ లేక కార్యాలయ సిబ్బంది పడే అవస్థ అంతా అంతా కాదు కనీసం కార్యాలయం తలుపులు తీయడానికి కూడా అటెండర్ లేకపోవడం కార్యాలయంలో చెత్తాచెదారం కార్యాలయంలో గదులు చిమ్మేనాథుడు కూడా కరువయ్యారు కార్యాలయంలో పనిచేస్తున్న సిబ్బంది వచ్చి తలుపులు తీసి కార్యాలయంలో పనులు చేపట్టే పరిస్థితి ఏర్పడింది. ఏది ఏమైనప్పటికీ నలుగురు ఉండాల్సిన అటెండర్లు జిల్లా అధికారులు యంత్రాంగం కనీసం ఒకరిని కూడా నియమించకపోవడం దురదృష్టకరమని మండల కార్యాలయ సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# మాజీ సైనికుడి గృహ ప్రవేశ మహోత్సవంలో మాజీ సైనికులు



కర్లపాలెం, మేజర్‌న్యూస్ : కర్లపాలెం మండలం దిండువారిపాలెం పంచాయతీలోని శ్రీరామ్ నగర్ వాస్తవ్యులు మాజీ సైనికులు దోమా శివా రెడ్డి నూతన గృహ ప్రవేశ మహోత్సవంలో పాల్గొని శుభా కాంక్షలు తెలియ జేసి, మాజీ సైనికుల ఐక్యతను బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎంపీటీసీ తాండ్ర సాంబశివ రావు చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల అసోసియేషన్ ఉపాధ్యక్షులు పుట్టా ఆది శేష రెడ్డి, ఉమ్మడి గుంటూరు జిల్లా కో ఆర్డినేషన్ కమిటీ అధ్యక్షులు సుంకర శేషగిరి రావు, ముఖ్య సలహాదారులు తోట దుర్గా రావు, సీనియర్ మాజీ సైనికులు రుక్మదరరావు, మునిపల్లె శ్రీనివాసరావు, కరి సుబ్బారావు, కొకి ధర్మా రెడ్డి, పూరి బండి సాంబశివ రావు, సుబ్బా రెడ్డి, శివ కేశవ రెడ్డి, సింహా రెడ్డి, షేక్ బాజి తదితరులు పాల్గొన్నారు.

## జంట హత్యకేసులో నిందితుడి అరెస్ట్



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: పట్టణంలోని పోలీస్ స్టేషన్లో జరిగిన మీడియా సమావేశంలో మార్కాపురం డి.ఎస్.పి నాగరాజు మాట్లాడుతూ దోర్నాల మండల పరిధిలోని తూర్పు బొమ్మలాపురం గ్రామంలో గ్రామకంఠం 1.1/2 సెంటు భూ వివాదంలో తూర్పు బొమ్మలాపురానికి చెందిన దూదేకుల నూర్జహాన్ బి, దూదేకుల నాగూర్ వలీని వారి ఇంటి ఆవరణంలో నిద్రిస్తున్న సమయంలో ఉద్దేశపూర్వకంగా పెట్రోల్ పోసి తగలబెట్టి వారిరువురి మృతికి కారకుడైన ముద్దాయిదూదేకుల ఖాసీం వలిని చిన్న దోర్నాల అడ్డరోడ్డు వద్ద నిన్నటి రోజు అరెస్టు చేసి నేడు కోర్టులో హాజరు పరుస్తున్నట్టు మార్కాపురం డిఎస్పి నాగరాజు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎర్రగొండపాలెం సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రభాకర్ రావు, పెద్ద దోర్నాల ఎస్ఐ వి.మహేష్ పాల్గొన్నారు.

## రబీ ముసాయిదా జాబితా ప్రదర్శన: ఏఓ రాధా



పామూరు, మేజర్‌న్యూస్ : సామాజిక తనిఖీ కొరకు ఈ పంట నమోదు రబీ 2024-2025 సంవత్సరానికి సంబంధించి రైతులు ముసాయిదా జాబితాను ప్రదర్శించినట్లు పామూరు మండల వ్యవసాయ అధికారి కె.రాధ తెలిపారు. పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని ఇనిమెర్ల, తూర్పు కట్టకిందపల్లి గ్రామాలలో నిర్వహించారు. వ్యవసాయ యాంత్రీకరణ, ఫార్మర్ రిజిస్ట్రేషన్, సామాజిక తనిఖీ నిమిత్తం ముసాయిదా జాబితా గురించి వివరించారు. ఈ సందర్భంగా ఏఓ రాధా మాట్లాడుతూ మండల పరిదిలోని రైతు భరోసా కేంద్రాలలో సామాజిక తనిఖీ కొరకు ముసాయిదా జాబితా ప్రదర్శించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో విలేజ్ అగ్రిక ల్చర్ అసిస్టెంట్లు సుబ్బారావు, యామిని, గ్రామాలు రైతులు పాల్గొన్నారు.

## ధ్యానంతో ఏకాగ్రత, జ్ఞాపకశక్తి



కర్లపాలెం, మేజర్‌న్యూస్ : పిరమిడ్ ధ్యానం వల్ల ఏకాగ్రత పెరిగి జ్ఞాపకశక్తి వృద్ధి అవుతుందని వసుదైన కుటుంబం వ్యవస్థాపకులు ధ్యాన మాస్టర్ ముని బాబు పేర్కొన్నారు. కర్లపాలెం గణపవరం రోడ్డులోని గురువాణి ధ్యాన కేంద్రం 5 వ వార్షిక వేడుకలు ఘనంగా నిర్వహించారు. ధ్యాన పరులతో కలసి కర్లపాలెం ఐలాండ్ సెంటర్ ,గమేక్షన్ మిల్ వరకు శాఖాహార ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురువాణి ధ్యాన కేంద్రం నిర్వాహకులు కూనం చంద్రశేఖర్, లీలా కుమారి ,ధ్యాన మాస్టర్లు ,ధ్యాన పరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛంద అదనపు లోడ్ పథకంను సద్వినియోగం చేసుకోవాలి

### దర్శి ఈఈ పి.శ్రీనివాసులు



పొదిలి, మేజర్ న్యూస్: గృహ వినియోగ దారులు 50 శాతం స్వచ్ఛందంగా అదనపు లోడ్ పథకము సద్వి నియోగం చేసుకోవాలని దర్శి డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి. శ్రీనివాసులు కోరారు. మార్చి ఒకటి నుండి జూన్ 30 వరకు 50శాతం రాయితీపై ఈ పథకం అమలులో ఉంటు ందన్నారు. గృహ వినియోగదారులు పెరిగిన విని యోగానికి అనుగుణంగా ప్రస్తుతం కనెక్ట్ చేయబడిన లోడ్ ప్రకారం లోడును క్రమబద్ధీకరించుకోవాల్సి ఉంటుందన్నారు. వినియోగదారులకు తగిన అవగా హన లేక జరిమానాలు చెల్లించాల్సి వస్తుందని చెప్పారు. ఈ క్రమంలో 50శాతం రాయితీపై స్వచ్ఛ ంద అదనపు లోడు క్రమబద్ధీకరణకు అవకాశం కల్పిస్తూ ప్రభుత్వం చర్యలు తీసుకుందని పేర్కొ న్నారు. ఈ స్వచ్ఛంద అదనపులోడు క్రమబద్ధీకరణ కోసం ఈనెల 1వ తేదీ నుండి జూన్ 30వ తేదీ వరకు సంబంధిత వెబ్ సైట్లలో లేదా దగ్గర్లో ఉన్న ఎలక్ట్రికల్ రెవిన్యూ ఆఫీసు నందు సంప్రదించి తగు లోడును క్రమబద్ధీకరించుకోవాలని ఆయన కోరారు.

## వెలుగొండ తిరునాళ్ల ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి



కొనకనమిట్ల, మేజర్‌న్యూస్: ప్రసిద్ధ పుణ్యక్షేత్ర మైన శ్రీ వెలుగొండ వెంకటేశ్వరస్వామి తిరుణాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సిఐ టి వెంకటేశ్వర్లు, ఎస్సై రాజ్‌కుమార్లు కోరారు. సీఐ వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో తిరుణాల బందోబస్తును మంగళవారం ఎస్సై టి రాజ్‌కుమార్ పరిశీలించారు. వెలుగొండ వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, ఎలాంటి అసాంఘిక,అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకున్న ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. తిరు ణాల సందర్భంగా ప్రజలు ట్రాఫిక్ విషయంలో పోలీస్‌శాఖ అధికారులకు సహకరించాలని కోరారు.

## గ్రంథాలయంలో సభ్యత్వ నమోదును పెంచాలి



కొండపి, మేజర్‌న్యూస్:గ్రంథాలయంలో సభ్యత్వ నమోదును పెంచాలని జిల్లా గ్రంథాలయ శాఖ కార్యదర్శి కాసు ఆదిలక్ష్మి గ్రంథపాలకునికి సూచించారు. స్థానిక మండల కార్యాలయ ఆవరణ లో ఉన్న గ్రంథాలయాన్ని మంగళవారం జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కాసు ఆదిలక్ష్మి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. కొండేపిశాఖ గ్రంథాలయం లోని రికార్డులను పరిశీలించి పాఠకులు లతో మాట్లాడారు. అనంతరం ఎంపీడీవో బి.రామాంజనే యులుని, ఈఓఆర్‌డి కలిసి డిమాండ్‌లో కలెక్షన్ అయిన వాటిలో గ్రంథాలయ సెస్సుకు జమ చేయా లని కోరారు. వారు కూడా సానుకూలంగా స్పందించి నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథపాలకుడు సత్యనారాయణ పాల్గొన్నారు.

# 23న జరిగే 'ఉల్లాస్' పరీక్ష పకడ్బందీగా నిర్వహించాలి



### ఎంపిడివో కె.రాఘవేంద్ర

చీమకుర్తి, మేజర్‌న్యూస్: మండల పరిషత్ కార్యాలయంలో ఈనెల 23వ తేదీ జరగబోవు ఫౌండేషనల్ లెటరసీ అండ్ న్యూమరసి అసెస్మెంట్ టెస్ట్ (ఎఫ్.ఎల్.ఎన్.ఏ. టి)పై సమావేశం జరిగింది. సమావేశంలో ఎంపీడీవో కే రాఘవేంద్ర మాట్లాడుతూ ''ఉల్లాస్' పరీక్షలకు ఎంఈఓ చైర్మన్ గాను, ఏటీఎం కన్వీనర్‌గా, ఐసిడిఎస్ మరియు వయోజన విద్య సభ్యులు పర్యవేక్షకులుగా వ్యవహరిస్తారన్నారు. పరీక్షలు పగడ్బందీగా నిర్వహించాలని, పరీక్షా కేంద్రాల వద్ద మంచినీరు తదితర మౌలిక వసతులు అంగన్వాడీ టీచర్స్ ఐసిడిఎస్ సూపర్వైజర్స్ పర్యవేక్షించాలన్నారు. ఉమ్మడి ప్రకాశం జిల్లా వయోజన విద్య పర్యవేక్షకులు, ''ఉల్లాస్'' కన్వీనర్ టి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ కార్యక్రమం గత సంవత్సరం నవంబర్ నుండి ప్రారంభమైందని. మండలంలో 900 మంది నిరక్షరాశు లను గుర్తించి 10 చొప్పున స్వచ్ఛంద ఉపాధ్యాయులను ఎంపిక చేయడమైందని, వారికి కావలసిన బోధనోపకర ణాలు, వాచకములు అందజేయడం జరిగిందని, ఈ 4 ఎంత మేరకు అభ్యసించారు వారికి ముగింపు పరీక్ష ఈ నెల 23న జరుగుతుందని, ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల లోపు ఎప్పుడైనా వచ్చి అభ్యాసకులు వ్రాయవచ్చునని, పరీక్ష ఉత్తీర్ణమైన వారికి ఎన్.ఐ. ఓ. ఎస్ (నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఓపెన్‌స్కూల్) వారు 'ధ్రువీకరణపత్రం' అందజేస్తారని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన ఈ కార్యక్రమాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఏ. పి. ఎం. రాజ్యలక్ష్మి మాట్లాడుతూ విఓఏ లను మరియు స్వచ్ఛందంగా బోధించే వారిని 90 మందిని గుర్తించి పాఠాలు చెప్పేందుకు ఉదయం కానీ సాయంత్రం కానీ చదువు చెప్పుటకు కేంద్రాలను ఏర్పాటు చేయడమైనది అన్నారు. అంగనవాడి కేంద్రాలలో పరీక్షలు రాసేం దుకు 20 కేంద్రాలను గుర్తించడం జరిగిందన్నారు.ఈ సమావేశంలో సీ.సీ., లు బ్రహ్మయ్య, వెంకటనారా యణ, వి. ఓ. ఏ., వి. టి. లు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు కవితకు ఘన సన్మానం



టంగుటూరు, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా సమైక్య నూతన అధ్యక్షురాలుగా ఎన్నికైన గడ్డం కవితను మంగళవారం మండల సమైక్య సిబ్బంది తూర్పు నాయుడుపాలెంలోని కవిత గృహం వద్ద మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా టంగుటూరు మండలం నుండి జిల్లా సమైక్య అధ్యక్షురాలుగా ఎన్నికైనం దుకు టంగుటూరు వెలుగు ఏపిఎం బొర్రా సుబ్బారావు ఆధ్వర్యంలో వెలుగు సిబ్బంది కవితకు శాలువా కప్పి, మెమోంటోతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కవిత మాట్లా డుతూ తనకు ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్, రాష్ట్ర మారిటైమ్ కార్పొరేషన్ చైర్మన్ దామచర్ల సత్యకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే జిల్లాలోని సమాఖ్య సభ్యుల సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. తనను ఘనంగా సన్మానించిన టంగుటూరు మండలం సమైక్య సిబ్బందికి కవిత ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీసీలు, నాటారు వెంకట్రావు, కసుకుర్తి శ్రీను, మెడసల మాధవ, సిహెచ్, కవిత, గంటేనపల్లి ద్రాక్షాయణి, వి.కోటేశ్వరి, జి.ధనలక్ష్మి, వివోఏలు, మాధురి, శ్రావణి పాల్గొన్నారు.

# పాఠశాలకు కుర్చీలు బహుకరణ అభినందనీయం



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: పాఠశాల అభివృద్ధికి విద్యార్థుల వసతుల కల్పనకు దాతల సహకారం అభినందనీయమని కంభంపాడు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఏ.సంజీవరాణి అన్నారు. మంగళవారం మండలం లోని కంభంపాడు ప్రాథమిక పాఠశాలకు గ్రామా నికి చెందిన పాఠశాల పూర్వవిద్యార్థి మితికేల గురుబ్రహ్మం స్వంతఖర్చుతో 12కుర్చీలను అంద జేశారు. ఈసందర్భంగా హెచ్.యం సంజీవరాణి మాట్లాడుతూ పాఠశాలలో విద్యను అభ్యసించి విద్యాభ్యాసం చేసిన పాఠశాల అభివృద్ధికి తనవంతు సహకారం అందించాలని మితికేల గురుబ్రహ్మం 12కుర్చీలు బహుకరించడం అభినంద నీయమని అదేవిధంగా ఆర్థిక స్థిరపడిన గ్రామానికి చెందిన ప్రతిఒక్కరు విద్యాభివృద్ధికి చేయూత ఇవ్వాలని తెలిపి కుర్చీలు అందజేసిన దాత మితికేల గురు బ్రహ్మంకు పాఠశాల తరపున ప్రత్యేక అభినందనలు తెలుపుతు న్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యా యు రాలు ఏ.సంజీవరాణి, సిబ్బంది, దాత యం.గురు బ్రహ్మం, గ్రామస్థులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కందుల కొనుగోలు కేంద్రం ఏర్పాటు

దొనకొండ, మేజర్‌న్యూస్: మండలంలోని రైతులందరూ కందులను ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో మద్దతు ధరకె అమ్ముకోవాలని మండల వ్యవసాయాధికారి లక్ష్మినారాయణ తెలిపారు కంది పంట సాగు చేసిన రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకే అమ్ముకోవాలన్నారు. క్వింట మద్దతు ధర రూ.7550లుగా నిర్ణయించారని తెలిపారు. దళారులకి అమ్మి మోసపోవద్దని కోరారు. పడమర కంభంపాడు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా ఆరవల్లిపాడు గ్రామంలో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా కందులు అమ్ముకోవాడానికి గతంలో ఈ పంట నమోదు చేసుకున్న రైతులు ఆధార్ కార్డు తీసుకొని రైతు సేవా కేంద్రం వ్యవసాయ సహాయకులని సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు ధన్‌రాజ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ మీటర్ రీడర్స్ సమస్యలు పరిష్కరించాలని ధర్నా




మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: విద్యుత్ మీటర్ రీడర్స్ సమస్యలు పరిష్కరించాలని ఏఐటీ యూసీ ఆధ్వర్యంలో మంగళవారం మార్కాపురం విద్యుత్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు అందే నాసరయ్య, కాసిం, పాల్గొని మాట్లాడుతూ మీటర్ రీడర్స్ వారి సమస్యలు పరిష్కరించాలని గత కొన్ని సంవత్సరములుగా మీటర్స్ విధి నిర్వహణలో అనేక ఇబ్బందులు పడుతున్నారని శ్రమకు తగ్గ వేతనము అందక ఉద్యోగ భద్రత లేక దిన దిన గడ్డుకాలం మీటర్స్‌కు విద్యుత్ సంస్థలో ఉపాధి కల్పించాలని ఉద్యోగ భద్రతలో పాటు వేతనం పెంచా లని కోరారు. అనంతరం విద్యుత్ కార్యాలయంలోని ఈఈకి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నారాయణ మీటర్స్ లీడర్స్ అధ్యక్షుడు పి.సతీష్, అన్ను, సుబ్రహ్మణ్యం, ఉమర్ పాల్గొన్నారు.

## యాంత్రీకరణ పథకానికి రూ.8.85 లక్షలు కేటాయింపు

కొనకనమిట్ల, మేజర్‌న్యూస్: మండలానికి వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద రూ.8,857 లక్షలు కేటాయించారని మండల వ్యవసాయ అధికారి కె.ప్రసన్న రంగ లక్ష్మి తెలిపారు. రైతులకు అవసరమైన నాలుగు రకాల పరికరాలని 50శాతం లేదా ప్రభుత్వం నిర్ణయించిన రాయితీపై అందజేస్తారన్నారు. ఇందులో 13 రకాలను ఎస్సీ ఎస్టీ రైతులకు కేటాయించడం జరిగింది. పరికరాలు కావలసినవారు రైతు సేవా కేంద్రాలలో దరఖాస్తు చేసుకోవాలి. ఈ పథకానికి చిన్న, సన్నకారు రైతులు మాత్రమే అర్హులు. గత మూడు సంవత్సరాలలో ఏదో ఒక సీజన్లోపంట నమోదు చేసుకుని ఉండాలన్నారు.

## అమ్మ ఫౌండేషన్ ఆర్థిక సహాయం

కొమరోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన కొమరోలులోని గుర్రం చంద్రబాబు అనే వ్యక్తి అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్నాడు అన్న విషయం తెలుసుకున్న అమ్మ ఫౌండేషన్ సభ్యులు మంగళ వారం బాధితుని కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. బాధితుడు చంద్రబాబు గుండె సంబంధిత వ్యాధితో ఇబ్బందులు పడుతూ, ఇప్పటికే కుటుంబ సభ్యులు సుమారు ఐదు లక్షల మేర ఖర్చు చేసిన ఇంకా నయం కాని పరిస్థితుల్లో ఆర్థిక సహాయంకోసం ఎదురుచూస్తుండగా, స్థాని కులు వెంకటరామిరెడ్డి ఇచ్చిన సమాచారం మేరకు అమ్మ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ బోనేని వెంకటేశ్వర్లు సభ్యులతో కలిసి తమ వంతు సహాయంగా పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. అమ్మ ఫౌండేషన్ సభ్యుల దాతృత్వానికి చంద్రబాబు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు భూపాల్, సుధాకర్ యాదవ్, సహదేవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# విద్యాభివృద్ధికి పెద్దపీట

## ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా పని చేయాలి

### జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా అధికారులకు ఆదేశం



ఒంగోలు, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన, గుణాత్మక విద్య అందడమే లక్ష్యంతో పనిచేస్తున్నదని జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, విద్యా శాఖాదికారులతో సమావేశమై జీవో 117, డ్రాప్ అవుట్స్ తదితర అంశాలపై సమీక్షించి పలు సూచనలు, ఆదేశాలు జారీచేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జీవో 117ను ఉపసంహరించిన తర్వాత అందుకు ప్రత్యామ్నాయంగా తీసుకొచ్చేందుకు అవసరమైన ప్రక్రియను పాఠశాల విద్యాశాఖ ప్రారంభించి ఇప్పటికే సన్నాహక మార్గదర్శకాలపై ఉత్తర్వులు కూడా విడుదల చేసిందన్నారు. అందుకనుగుణంగా క్షేత్రస్థాయిలో కూడా సంబంధిత విద్యా శాఖల అధికారులు, పాఠశాలల అభివృద్ధి కమిటీ ప్రతినిధులతో అధ్యయనం చేపట్టడం జరిగిందన్నారు. ఈప్రక్రియ అమలు గురించి శాసన సభ్యులు, స్థానిక ప్రజా ప్రతినిధులతో చర్చించి విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, మండల విద్యా శాఖాధికారులను ఆదేశించారు. నిర్దేశించిన గడువులోపు ఈ ప్రక్రియ పూర్తీ చేసేలా విద్యాశాఖ అధికారులు కృషి చేయాలన్నారు. డ్రాప్ అవుట్ పిల్లలు ఎందుకు డ్రాప్ ఓట్ అవుతున్నారో గుర్తించి వారిని బడిలో చేర్పించేలా విద్యా శాఖాదికారులు తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖాదికారి ఎ. కిరణ్ కుమార్, జిల్లాలోని మండల విద్యా శాఖాధికారులు పాల్గొన్నారు.

# ఆధార్‌కార్డుల నవీకరణ పెండింగ్ ప్రక్రియపై దృష్టి పెట్టాలి

### జిల్లాసంయుక్త కలెక్టర్ గోపాలకృష్ణ అధికారులకు ఆదేశం



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఆధార్ కార్డుల నవీకరణ ప్రక్రియ జిల్లాలో పటిష్టంగా నిర్వహించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని జాయింట్ కలెక్టర్ చాంబర్‌లో ఆధార్ కార్డుల నమోదు, నవీకరణ ప్రక్రియపై జిల్లాస్థాయి కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఆధార్ కార్డుల నవీకరణ పెండింగ్ ప్రక్రియపై అధికారులు దృష్టి సారించాలన్నారు. ఐదేళ్లలోపు పిల్లలకు, వైద్య ఆరోగ్య శాఖ, ఐసీడీ ఎస్ జీఎస్ డబ్ల్యూ, పోస్టల్ శాఖల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆధార్ నమోదు కేంద్రాలన్నీ పని చేయాలన్నారు. కొత్తగా జన్మించిన శిశువుల ఆధార్ ఎన్ రోల్ మెంట్‌కు సంబంధించి బర్త్ రిజిస్ట్రేషన్ బేస్డ్ ఆధార్ ఎన్రో ల్మెంట్ అనే విధానాన్ని అవలంభించాలన్నారు. నవీకరణ ప్రక్రియపై ప్రజలకు తక్షణమే అవగాహన కల్పించాలని అధికారులను ఆయన ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రి లేదా ఏ ఆసుపత్రిలో శిశు జన్మించినప్పటికీ తక్షణమే ఆ శిశువు ఆధార్ నమోదు జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అపార్ ఐడి నమోదులో పెండింగ్ ఉండరాదని ఆదేశించారు. ఆధార్ కార్డుల నవీకరణ ప్రక్రియపై క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఆధార్ నవీకరణ ప్రక్రియలో ఎలాంటి సమస్యలు రాకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆయన పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ సిఈఓ చిరంజీవి, ఐసిడిఎస్ పిడి హేన సుజన, ఉదయ్ సంస్థ ప్రతినిధులు, ఆధార్ జిల్లా కోఆర్డినేటర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## మార్కెట్‌లోకి అశోక్ లైలాండ్ సాతీ ట్రాలీ వాహనం



ఒంగోలు, మేజర్‌న్యూస్ : మార్కెట్‌లోకి అశోక్ లైలాండ్ సాతీ ట్రాలి వాహనం వచ్చింది. ఒంగోలులోని అరుణ ట్రాక్స్ షోరూంలో నూతన ట్రాలీ వాహనాన్ని అతిథులు ఆవిష్కరించారు. షోరూం యజమాని రావెళ్ళ ప్రతాప్, ఏరియా మేనేజర్ ప్రవీణ్, టెంటల్ మేనేజర్ ఇర్షాద్, సేల్స్ మేనేజర్ కె. అనిల్‌లు పాల్గొన్నారు. సాతీ వాహన విశిష్టతలను తెలియజేశారు. ఇంజన్-1.5 లీటర్, 3 సిలండర్, 1478 సిసి, హార్స్ పవర్ - 45 హెచ్‌పి, టార్క్ - 110, పేలోడ్ - 1120 కేజీ, ట్రక్ సైజ్ - 8.2 అడుగుల పొడవు, 5.3 అడుగులు వెడల్పు, మైలేజ్ - 18 కి.మీ వస్తున్నట్లు తెలియజేశారు. కొనుగోలు దారులు తప్పక మా షోరూంను సందర్శించి వాహనాలను కొనుగోలు చేయాలని కోరారు.

# గొట్టిపాటి వెంకటేశ్వర్లు సామాజిక బాధ్యత అభినందనీయం

### పోలీసు శాఖకు డ్రోన్ కెమెరా బహుకరణ

### అవులమంద గ్రామస్తులతో కలిసి ఎస్పీకి డ్రోన్ అందజేత

### డ్రోన్ కెమెరాతో సమర్థవంతంగా పోలీస్ సేవలు: జిల్లా ఎస్పీ



ఒంగోలు, మేజర్‌న్యూస్: నేరాలను నియంత్రించడానికి, అసాంఘిక కార్యకలాపాలను అరికట్టడానికి, ట్రాఫిక్ నియంత్రణకు డ్రోన్ కెమెరాతో ప్రత్యేక నిఘా ఉంటుందని జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ అన్నారు. ప్రకాశం జిల్లా పరిధిలో లా అండ్ ఆర్డర్, నేరాలు, ట్రాఫిక్ నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాలపై నిఘా, విపత్తు నిర్వహణ, ఇతర పోలీసింగ్ అవసరాల కొరకు కురిచేడు మండలం, ఆవులమంద గ్రామానికి చెందిన గొట్టిపాటి వెంకటేశ్వర్లు అనే వ్యక్తి మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీకి అత్యాధునిక సాంకేతికత కూడిన డ్రోన్ కెమెరాను అందజేశారు. జిల్లా పోలీస్ శాఖకు సామాజిక బాధ్యత, సేవా స్ఫూర్తితో పోలీస్ శాఖకు ఒక డ్రోన్‌ను బహుకరించడం అభినందనీయమని జిల్లా ఎస్పీకి కృతజ్ఞతలు తెలిపారు. ఆ డ్రోన్‌ను త్రిపురాంతకం సర్కిల్ ఇన్స్పెక్టర్ వారికి జిల్లా ఎస్పీ అందచేశారు. జిల్లాలో నేరాలను నియంత్రించే చర్యల్లో భాగంగా జిల్లా వ్యాప్తంగా నేరాలు నియంత్రణ, జూద కార్యకలాపాలు, బహిరంగ మద్యపానం ఎక్కడ జరిగినా డ్రోన్ టెక్నాలజీతో పసిగడతామని, ఆయా ప్రాంతాలపై నిఘా పెట్టేందుకు డ్రోన్లను వినియోగిస్తున్నామని, పోలీసులకు ఒక 'డేగ కన్ను'లాగా ఉపయోగపడతాయని జిల్లా ఎస్పీ తెలిపారు. జిల్లాలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే అసాంఘిక శక్తులను కఠినంగా ఎదుర్కొంటామని, ప్రజల సహకారంతో నేరనియంత్రణ మరింత సమర్థంగా నిర్వహించగలమన్నారు. జిల్లాఎస్పీ మాట్లాడుతూ శాంతి భద్రతలను పరిరక్షించ డంలో సాంకేతికత యొక్క పాత్ర చాలా ముఖ్య మైనదని, నేరాల కట్టడికి చర్యలు చేపడుతున్నట్లు, ప్రతీ పోలీసు స్టేషను పరిధిలో చైన్ స్నాచింగ్స్, ఈవ్ టీజింగు, రహదారి ప్రమాదాలు, దొంగతనాలు, రద్దీ ఏరియాలు, అసాంఘిక కార్య కలాపాలు జరిగే ప్రాంతాలు, ఇతర నేరాలు జరిగేందుకు అవకాశం ఉన్న శివారు ప్రాంతా లను, తోటలు, బహిరంగ ప్రదేశాలను ముందుగా గుర్తించి, ఆయా ప్రాంతాలపై డ్రోన్స్ పంపి నిఘా ఏర్పాటు చేస్తున్నామన్నారు. విజిబుల్ పోలీసింగ్, వివిధ విఐపిల బందోబస్తులలో ఎక్కడ ఎటువంటి అవాంఛనీయలు జరగకుండా డ్రోన్ కెమెరాలను ఉపయోగించడం జరుగుతుందని, ముఖ్య కూడళ్ళలో ట్రాఫిక్ నియంత్రణ, సుదూర ప్రాంతాల్లో ఉన్న వ్యక్తుల కదలికలపై నిఘా పెట్టేందుకు డ్రోన్స్ వినియోగిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో త్రిపురాంతకం సీఐజి.అస్సన్,ఆవులమంద గ్రామానికి చెందిన గొట్టిపాటి రామయ్య, డి.ఏడుకొండలు, సిబ్బంది పాల్గొన్నారు.

# జాతీయ షూటింగ్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో ప్రణవి ప్రతిభ

### ప్రత్యేకంగా అభినందించిన ఎస్పీ ఏఆర్ దామోదర్



ఒంగోలు, మేజర్‌న్యూస్: జాతీయ షూటింగ్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో పతకాలు సాధించిన క్రీడాకారిణిని ప్రణవిను జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్ మంగళవారం ఆయన కార్యాలయంలో ప్రత్యేకంగా అభినందించారు. డిసెంబర్- జనవరి నెలలో ఢిల్లీలో జరిగిన 67వ జాతీయ షూటింగ్ ఛాంపియన్ షిప్‌లో 10 మీటర్ షూటింగ్ (పిస్టల్)సీనియర్, జూనియర్ మిక్సడ్ టీం విభాగలలో సిల్వర్ పతాకాలు సాధించారు. కొత్తపట్నం మండలం, రంగాయపాలెం గ్రామానికి చెందిన ద్వారం ప్రణవి ప్రతిభను ఎస్పీ అభినందించారు. అదే విధంగా ఖేలో ఇండియా యూనివర్సిటీ టోర్నమెంట్‌లో 4వ స్థానంలో నిలిచినందుకు అభినందనలు తెలిపారు. గతంలో కూడా జాతీయ స్థాయిలో పతకాలు సాధించింది. ఈ సంధర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జాతీయ స్థాయిలో రెండు సిల్వర్ మెడల్‌లు సాధించడం గర్వించదగ్గ విషయమని, భవిష్యత్తులో మంచి నైపుణ్యాన్ని కనబర్చి ప్రకాశం జిల్లాకు మంచి గుర్తింపు తీసుకురావాలని, కష్టపడి ఆడితే క్రీడల్లో మంచి గుర్తింపు లభిస్తుందన్నారు. క్రీడలతో పాటు విద్యలో రాణించాలని, చదివే కళాశాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. పోటీల్లో మంచి ప్రతిభను కనబరిచి అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు కూడ ముఖ్యమేనని అభిప్రాయపడ్డారు. ప్రణవి వెంట తండ్రి జాలిరెడ్డి ఉన్నారు.

# తిరుమలలో రామచంద్రయాదవ్ అక్రమ అరెస్ట్ దారుణం

### – అడ్వకేట్ నర్రావుల శ్రీనివాస్‌యాదవ్ –

ఒంగోలు, మేజర్‌న్యూస్: తిరుమల తిరుపతి దేవస్థానంలో జరుగుతున్న అరాచకాలకు వ్యతిరేకంగా శాంతియుతంగా పాదయాత్ర చేస్తున్న బిసివై అధినేత రామచంద్ర యాదవ్‌ను అరెస్ట్ చేయడం దారుణమని అడ్వకేట్ నర్రావుల శ్రీనివాస్ యాదవ్ అన్నారు. మంగళవారం పత్రికా ప్రకటన ద్వారా అక్రమ అరెస్టును ఖండించారు. ముంతాజ్ హోటల్‌కి కేటాయించిన జీవో 24ను రద్దు చేసి అ స్థలం భక్తుల కొరకు ఉపయోగించాలి, తిరుమలలో గోశాల ఏర్పాటు, చేసి కల్తీ నెయ్యికి శాశ్వత పరిష్కారం కోసం, విఐపి దర్శనం రద్దు, టిటిడి పాలక మండలిలో కార్పొరేట్ రాజకీయ శక్తులకు చోటు కల్పించకుండా, టిటిడిలో అన్యమత ఉద్యోగులను తొలగించి వారికి ప్రత్యాహ్నాయం ఏర్పాటు చేయాలని రామచంద్ర యాదవ్ చేస్తున్న శాంతియుత కార్యక్రమాన్ని పోలీసులు భగ్నం చేయడం సిగ్గు చేటన్నారు. కూటమి ప్రభుత్వం తన ప్రజావ్యతిరేఖ విధానాలను మార్చుకోవాలని హితవుపలికారు. అక్రమ అరెస్టులకు బిసివై భయపడదని, భవిష్యత్తులో తిరుగులేని రాజకీయ శక్తిగా ఎదుగుతామని నర్రావుల శ్రీనివాస్ యాదవ్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తోక వీర్రాయా, ప్రద్దెప్, ప్రతాప్, అంగిరేకుల కోటయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## జెబికే పురం, చెట్టిచర్ల గ్రామాలలో 'పొలం పిలుస్తుంది'




బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: మండలంలోని చెట్టిచెర్ల, జేబీకే పురంలో మండల వ్యవసాయ అధికారి జక్కం మెర్సీ మాట్లాడుతూ పంట నమోదు చేపించుకున్న రైతులు సామాజిక తనిఖీ కొరకు రైతు సేవా కేంద్రం నందు గ్రామ సభలు నిర్వహించి జాబితాను ఉంచడం జరిగినది. పంట నమోదు చేయించుకున్న రైతులు జాబితాను చూసుకుని ఏమైనా పొరపాట్లు ఉంటే ఈ నెల 22వ తేది లోపు గ్రామ వ్యవసాయ సహాయకుల వద్ద సరిచేయించుకో వలసినదిగా తెలియజేయడం జరిగినది. కందులు మద్దతు ధర రూ.7550లు, శనగ మద్దతు ధర రూ5650లతో కొనుగోలు కేంద్రం ప్రారంభించడం జరిగినది. కంది పైరు వేసిన రైతులు రైతు సేవా కేంద్రాల వద్ద రిజిస్ట్రేషన్ చేయించుకోవలసినదిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు సహాయ వ్యవసాయ సంచాలకులు డి.బాలాజీ నాయక్, మండల వ్యవసాయ అధికారి మెర్సీ, వ్యవసాయ విస్తరణ అధికారి నారా ఆది గణేష్, గ్రామ ఉద్యాన సహాయకులు జ్యోతి, గ్రామ వ్యవసాయ సహాయకులు ఎస్.కె జుబేర్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలకు ఒంటి పూట బడులు

దర్శి, మేజర్‌న్యూస్: అంగన్వాడీ కేంద్రాలలోని విద్యార్థులకు ఒంటి పూట బడులు నిర్వహిస్తున్నట్లు సి.డి.పి.ఓ సి.హెచ్. భారతి తెలిపారు. డైరెక్టర్ ఆదేశాల మేరకు ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున అంగన్వాడీ కేంద్రాలను ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించబడునని ఆమె తెలిపారు. ఉదయం స్నాక్స్, మధ్యాహ్నం భోజనము యధావిధిగా నిర్వహిస్తున్నట్లు సిడిపిఓ సిహెచ్ భారతి తెలిపారు.

## ఈదరవాగుపై బ్రిడ్జిని నిర్మించాలి

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: వర్షం పడితే రెండు మూడు రోజులు రాకపోకలు ఉండవని, ప్రమాదాలు జరిగినా రోగాలు వచ్చినా హైస్కూల్ విద్యార్థులకు వాగువచ్చి రాకపోకలు అంతరాయం జరుగుతుందని సిపియం నాయకులు అన్నారు. సాగు చేసే రైతులకు పంటభూముల దగ్గరికి వెళ్ళలేని పరిస్థితి అని, ఏడు సంవత్సరాల క్రితం పరిశీలన చేసి ఎస్టిమేషన్ వేసి అధికారులు పంపించారాని, ప్రభుత్వం నిధులు కేటాయించలేదన్నారు. ప్రభుత్వం ప్రజల ఇబ్బందులు తీర్చాల్సిన అధికారులు ప్రజాప్రతినిధులు చోద్యం చూస్తున్నారని సిపిఎం మండల కార్యదర్శి వెల్లంపల్లి ఆంజనేయులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే ఈదర వాగుపై బ్రిడ్జిని నిర్మించడానికి నిధులు కేటాయించి ప్రజల బాధలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మీరావలి, వెంకటేశ్వర్లు, శ్రీను, మల్లేశ్వరి, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## చిరు వ్యాపారులపై విజిలెన్స్ దాడులు

కొత్తపట్నం, మేజర్‌న్యూస్: గృహ అవసరాల కోసం వినియోగించ వలసిన గ్యాస్ సిలిండర్ లను చిరు వ్యాపారులు ఉపయోగించడంతో వారిపై కేసులు నమోదు చేయడం జరిగిందని విజిలెన్స్ జిల్లా అధికారి, డిప్యూటీ కలెక్టర్ ఏ.కుమార్ తెలిపారు. మంగళవారం సాయంత్రం కొత్తపట్నం బస్టాండ్‌లో చిరు వ్యాపారస్తులపై విజిలెన్స్ అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. మండల గ్రామ రెవెన్యూ అధికారులు గృహ అవసరాల కోసం వినియోగించ వలసిన గ్యాస్ సిలిండర్‌లను, వ్యాపార నిమిత్తం వినియిగించుచున్న కొంతమంది చిరు వ్యాపారులను ఆకస్మికంగా తనిఖీ చేసి, 7 మంది చిరు వ్యాపారుల నుండి, 16 సిలిండర్లను స్వాధీనం చేసుకొని, వాటిని స్థానిక గ్యాస్ ఏజెన్సీ గోడౌన్ నందు భద్ర పరచుట జరిగినది. సంబంధిత చిరు వ్యాపారులపై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిఎస్‌డిటి ఫిరోజ్, ఫుడ్ ఇన్స్పెక్టర్ ప్రమోద్, వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

# అధికారుల నిర్లక్ష్యం - రహదారిపై మురుగునీరు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని పెదరాజుపాలెం గ్రామపంచాయతీలో ఆర్ డబ్ల్యు యస్,పంచాయతీ అధికారుల నిర్లక్ష్యం కారణంగా డీప్ బోరు నీరు వృధాగా పారుతూ రహదారి బురదకుంటలు ఏర్పడి నీరునిల్వలతో ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న గ్రామస్థులు మండల ఆర్ డబ్ల్యు యస్ ఏఇ మోహనరావు,పంచాయతీ అధికారుల దృష్ఠికి తీసుకువెళ్లినా పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడంపై ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. పెదరాజుపాలెం పంచాయతీ పరిధిలో ఆర్ అండ్ బి రహదారి నుండి ఎగువపల్లె గ్రామానికి వెళ్లేమార్గంలో పంచాయతీ డీప్ బోరు వేసి నిరంతరం తాగునీటి అవసరాలకు వినియోగిస్తున్నారు. డీప్ బోరు సమీపంలో రహదారి ప్రక్కన పైపులైన్ పగిలి వృధాగా నీరు రహదారిపై పారుతూ మురికికుంటలుగా ఏర్పడి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని గత మూడునెలలుగా మండల ఆర్ డబ్ల్యు యస్ ఏఇ,సచివాలయం సిబ్బందికి తెలిపినా ఎటువంటి మరమ్మతులు చేపట్టకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు తక్షణం అధికారులు స్పందించి పైపులైన్ మరమ్మతులు చేపట్టి నీటివృధాను ఆరికట్టి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని అదేవిధంగా పంచాయతీలో సమస్యలు పరిష్కరించాలని పలువురు కోరుతున్నారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి సుధాకరరెడ్డికి సమస్యను ప్రస్తావించగా ఆర్ డబ్ల్యు యస్ ఎఇ మోహనరావు దృష్ఠికి పలుమార్లు తీసుకువెళ్లినా మరమ్మతులు చేయడానికి చర్యలు తీసుకోలేదని త్వరలో సమస్యను పరిష్కరించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూస్తానని అదేవిధంగా పంచాయతీ పరిధిలో ప్రజాసమస్యల పరిష్కారానికి కృషిచేస్తున్నట్లు కార్యదర్శి సుధాకరరెడ్డి తెలిపారు.

# 20న నిరసన ప్రదర్శనను జయప్రదం చేయండి



మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: మండలంలోని వేములకోట గ్రామంలో సిపిఎం ప్రజా చైతన్య యాత్రలో భాగంగా ఈనెల 20వ తారీకున జరిగే సబ్ కలెక్టర్ ఆఫీస్ నిరసన ప్రదర్శన జయప్రదం చేయాలని గ్రామస్తులకు విజ్ఞప్తి చేయడం జరిగింది. వెలుగొండ ప్రాజెక్టుకు రెండువేల కోట్ల ప్రకటించి త్వరితగతిన పూర్తి చేయాలని, మార్కాపురం మెడికల్ కాలేజ్‌ని పూర్తిచేసి ఈ ప్రాంత ప్రజలకు ఉపయోగపడాలని, అట్లాగే మార్కాపురం జిల్లాగా కేంద్రంగా ప్రకటించి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని సిపిఎం మండల కార్యదర్శి గుమ్మా బాల నాగయ్య విజ్ఞప్తి చేశారు. అలాగే గ్రామంలో ఉన్నటువంటి వేముల పేట చింతకుంట్ల మధ్యలో ఉన్నటువంటి ప్రభుత్వ భూమిని పేదలకు ఇవ్వాలని, ప్రధానమైన సమస్యలు పేదలుగా ఉన్నటువంటి సాగు చేసుకుంటున్న టువంటి ప్రభుత్వ భూమిని పేదలకు పట్టాలు ఇవ్వాలని, అలాగే బీసీ వడ్డెర సామాజిక వర్గానికి చెందిన వారికి స్మశాన స్థలాన్ని కేటాయించి హద్దులు చూపించాలని తెలియజేయడం జరిగింది. ఈ విషయాలను కూడా రేపు జరిగే ధర్నా కార్యక్రమంలో సబ్ కలెక్టర్ సిపిఎం మండల నాయకులు జనమాల నాగయ్య తెలియజేశాడు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# కూరగాయల సాగుకు ప్రభుత్వ రాయితీ




అద్దంకి, మేజర్‌న్యూస్:కూరగాయలు సాగు చేసిన రైతులకు ప్రభుత్వ రాయితీలు సద్వినియోగం చేసుకోవాలని మండల ఉద్యాన శాఖ అధికారి ఎస్ దీప్తి తెలిపారు. మండలంలోని మణికేశ్వరం, కొంగపాడు గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా ఉద్యాన శాఖాధికారిని మాట్లాడుతూ కూరగాయలు సాగు చేయు రైతులకు సబ్జీ కూలర్లు రాయితీ పై అందిస్తున్నట్లు తెలిపారు. 25 కేజీ ల కెపాసిటీ గల యూనిట్ కి పూర్తి ఖరీదు 21 వేలు కాగా 50శాతం రాయితీ పై 10,500 కి అందిస్తున్నట్లు తెలిపారు. అలానే 50 కేజీ కెపాసిటీ,100 కేజీ ల కెపాసిటీ గల యూనిట్ లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. మండల వ్యవసాయాధికారి కొర్రపాటి వెంకటకృష్ణ మాట్లాడుతూ 22 వ తేదీన ఈ పంట తుది జాబితా ప్రదర్శిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమం లో కరిముల్లా ,గ్రామ వ్యవసాయ సహాయకులు రాణి ,వ్యవసాయ విస్తరణ అధికారి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు మనికేశ్వరం మరియు కొంగ పాడు గ్రామాలలో నిర్వహించిన పొలం పిలుస్తోంది .

# ఏప్రిల్ 4న ఛలో విజయవాడ




దర్శి, మేజర్‌న్యూస్: ఏప్రిల్ 4న ఛలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని దర్శి నియోజకవర్గం సిపిఐ పార్టీ కార్యదర్శి మాడపాకుల రమేష్ బాబు పిలుపునిచ్చారు. దర్శి నగర పంచాయతీ అద్దంకి రోడ్డు విద్యుత్ ఈఈ కార్యాలయం ఆవరణలో జిల్లా ఏఐవైఎఫ్ అధ్యక్షులు రాచపూడి కరుణానిధి అధ్యక్షతన మీటర్ రీడర్స్ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జరిగిన ధర్నా కార్యక్రమంలో రమేష్ బాబుముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. రమేష్ బాబు మాట్లాడుతూ రాష్ట్ర ఏఐటీయూసీనాయకత్వం పిలుపు మేరకు రాష్ట్రంలో ఉన్న మీటర్ రీడర్స్ తమ సమస్యల పరిష్కారం కొరకు స్థానిక విద్యుత్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయం వద్దధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగిందని రమేష్ బాబుఅన్నారు. స్మార్ట్ మీటర్ ప్రవేశపెట్టిన తరుణంలో మీటర్ రీడర్స్ ఉద్యోగులకు విద్యుత్తు సంస్థలోనే ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించాలని ఆయన తెలిపారు. విద్యుత్ మీటర్ లీడర్ సమస్యల పరిష్కారం కానీపక్షంలో ఏప్రియల్ 4వ తేదీన విజయవాడలో జరిగే ధర్నకార్యక్రమాన్ని జయప్రదం చేయాలని రీడర్స్‌కు ఆయన పిలుపునిచ్చారు. ఈ ధర్నాకార్యక్రమంలో జిల్లాఏఐటీయూసీ వర్కింగ్ ప్రెసిడెంట్ హనుమంతరావు మాట్లాడుతూ మీటర్ రీడర్స్ కు న్యాయం చెయ్యనిపక్షంలో ఏఐటీయూసీ అనుబంధ కార్మిక సంఘాలు మీటర్ రీడర్స్ కు మద్దతుగా ఉద్యమం చేపట్టవలసివస్తుందని అన్నారు. అనంతరం దర్శి విద్యుత్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కు వినతిపత్రం అందచేశారు. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మాట్లాడుతూ మీటర్ రీడర్స్ సమస్యలను ఉన్నత అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లి మీటర్ రీడర్స్ కి న్యాయం జరిగే విదంగా ప్రయత్నం చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. తమ సమస్యలు వెంటనే పరిష్కరించకపోతే ఏప్రియల్ 4వతేదిన జరిగే ఛలో విజయవాడ కార్యక్రమాన్ని విజయవంతం ఉద్రిక్త చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్డబ్ల్యూఎస్ నాయకులు సింగరకొండ శ్రీను, వి.మస్తాన్ వలి, ఫోర్ వీలర్ అసోసియోటిన్ నాయకులు మస్తాన్, సురేష్, నరేష్, బాలకృష్ణ, వెంకట నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## పచ్చదనంతో ప్రజలు ఆరోగ్యానికి మేలు



దర్శి, మేజర్‌న్యూస్: పచ్చదనంతో ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని, ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య అన్నారు. దర్శి పట్టణాన్ని సుందరీకరించే క్రమంలో భాగంగా పట్టణంలోని నాలుగు రోడ్ల డివైడర్లపై మొక్కలు నాటే కార్యక్రమం దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య చేపట్టారు. అద్దంకి రోడ్డులోని డివైడర్ పై మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ స్టీఫెన్, మున్సిపల్ ఏఈ శ్రీనివాస్ టిడిపి నాయకులు, దినకర్, శ్రీనాథ్, రంగా తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి ప్రకాశం జిల్లా ఆసుపత్రుల్లో కొలువులకు ప్రకటన

బాపట్ల, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా డైరెక్టర్ ఆఫ్ సెకండరి హెల్త్ పరిదిలోని ప్రకాశం జిల్లాతో పాటు ఉమ్మడి ప్రకాశం జిల్లా పరిధిలో ఉన్న అద్దంకి , మార్టూరు,పర్చూరు చీరాల ఆసుపత్రులలో ఖాళీగా ఉన్న వివిధ పోస్టులు కాంట్రాక్ట్ / ఔట్ సోర్సింగ్ పద్ధతిలో ఉద్యోగ నియామకములు జరుపుటకు ప్రకాశం జిల్లా కలెక్టర్, ఒంగోలు వారు ఆదేశించి ఉన్నారు. (ఆడియో మెట్రిక్ టెక్నీషియన్, ల్యాబ్ టెక్నీషియన్ గ్రేడ్ 2, థియేటర్ అసిస్టెంట్, జనరల్ డ్యూటీ అటెండెంట్, (ఎంఎన్‌ఓ, ఎఫ్ఎన్ఓ) ఆఫీస్ సబార్డినేట్, పోస్టుమార్టం అసిస్టెంట్) పోస్టులకు అర్హులైన అభ్యర్థులు పూర్తి చేసిన తమ దరఖాస్తులను జిల్లా సమన్వయాధికారి, డైరెక్టర్ ఆఫ్ సెకండరి హెల్త్ (పాత రిమ్స్, ప్రకాశం భవనం ఎదురు) వారి కార్యాలయము నందు తేదీ. 18.03.2025 ఉదయం 10 గంటల నుండి తేదీ. 24.03.2025 సాయంత్రం 5 గంటల లోపు సమర్పించవలెను. పూర్తి వివరములు జిల్లా వెబ్సైట్ prakasam.ap.gov.in నందు పొందుపరిచారు. పూర్తి సమాచారం కొరకు 9849114277 సంప్రదించమని కోరారు బాపట్ల జిల్లా కో-ఆర్డినేటర్, డైరెక్టర్ ఆఫ్ సెకండరి హెల్త్.

## గురుకుల విశ్వా విద్యాలయాలలో ప్రవేశాలు

బాపట్ల, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిచే నిర్వహించబడుతున్న గురుకుల విద్యాలయాలలో 2025-26 విద్యా సంవత్సరమునకు 5వ, 6వ, 7వ, 8వ తరగతులు, జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలలో గల మైనారిటీ, యస్.సి, యస్.టి ఖాళీలలో ప్రవేశానికి ప్రవేశ పరీక్షను ది: 25.04.2025 న నిర్వహించుటకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు ఆన్ లైన్ ద్వారా ధరఖాస్తులు కోరియున్నారు. ఆసక్తి కల విద్యార్థులు https://aprs.apcfss.in వెబ్ సైట్ ద్వారా ది: 01.03.2025 నుండి 31.03.2025 వరకు ఆన్ లైన్ ద్వారా ధరఖాస్తులు సమర్పించవలెనని షేక్ మహబూబ్ షరీఫ్, జిల్లా మైనారిటీల సంక్షేమ అధి కారి, గుంటూరు వారు ఒక ప్రకటనలో తెలిపారు.